కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా వెంగళరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఆకుల వెంగళరెడ్డి నియమితులయ్యారు. లింగాల మండలం మురారి చింతలకు చెందిన వెంగళరెడ్డి స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నియోకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసులరెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాబోవు కాలంలో కాంగ్రెస్‌పార్టీకి పట్టంకట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నార న్నారు. కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణ చూసి వెంగళరెడ్డి స్వచ్ఛందంగా పార్టీలో చేరారన్నారు. లింగాల మండలంలో వెంగళరెడ్డి ఆధ్వర్యంలో మరింత మంది కాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. వెంగళరెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానన్నారు. లింగాల మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసులరెడ్డి, పులివెందుల అసెంబ్లీ మైనార్టీ కన్వీనరు పెదదేపి బాషా,పులివెందుల పట్టణ, రూరల్ అధ్యక్షులు శ్రీకాంత్, కె తిరుపాల్‌రెడ్డి, వేముల మండల నాయకుడు మహేంద్రలకు అభినందనలు తెలిపారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-వల్లూరు : మండలంలోని గంగాయపల్లి ఆదర్శ పాఠశాల లో, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ ఖాదర్ వలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు ఉండడంతో రక్తహీనత ,ఆకలి లేకుండా, వాంతులు ,విరోచనాలు, కడుపు నొప్పి ,నీరసం ,ఆందోళనలు బరువు తగ్గడం వల్ల ,మల విసర్జన సరిగా ఉండదన్నారు. విద్యార్థులు భోజనానికి ముందు, తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించి, ఆహార పదార్థాల పట్ల అశ్రద్ధ వహిస్తే నులి పురుగులు పెరిగి అనారోగ్యం పాలవుతారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జుబేదా, ఎంఈఓ లిల్లెమ్మ, ఎంఈఓ 2 విజయ రెడ్డి, డాక్టర్ పనింద్ర, సిహెచ్ఓ వేణుగోపాల్, సుధాకర్ ,ఏఎన్ఎం మమత, శ్రీదేవి, కవిత పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-కాశినాయన : నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు విద్యా ర్థులచే మింగించా మని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భవ్య అన్నారు. గురువారం కాశీనా యన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్. ఎం. రవీంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా సి.హెచ్.ఓ భవ్య మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మాత్రలు మింగించామన్నారు. వీటి వలన విద్యార్థులలో రక్తహీనత తగ్గుతుందన్నారు. బరువు పెరగడం తో పాటు విద్యార్థులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కడుపునొప్పి తగ్గించడానికి ఆల్బెండజోల్ మాత్రలు దోహదపడతాయని భవ్య అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు దాదా పీర్, వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, విజయలక్ష్మి, పరిమళ జ్యోతి, జ్యోతి మహేష్ కుమార్, ఆదిలక్ష్మి ,సుహాసిని పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: తొండూరు మండలంలోని సంతకొవ్వూరు ప్రాథమిక కేంద్రం పరిధిలోని గ్రామాలలో స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్యాధికారులు డాక్టర్. సుధాకర్, డాక్టర్. యన్. ముంతాజ్‌ల ఆధ్వర్యంలో 1 నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి అందరికి ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వీటిని నమిలి మ్రింగించారు. తదుపరి ఆరోగ్య విస్తారణాధికారి డి. సుబ్రమణ్యం గోటూరు గ్రామంలోని స్కూల్ విద్యార్థులకు నులిపురుగుల వలన కలుగు దుష్పరిణామాల గురించి, వాటిని అరికట్టుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. సీహెచ్ఓ శ్రీలక్ష్మి చేతుల పరిశుభ్రత విధానం గురించి చేసి చూపించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి,, ఆరోగ్యకార్యకర్తలు యస్. రమణయ్య ,మేరీ, ఏ.యన్‌యం శాంతకుమారి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం డాక్టర్ దినకర్ ఆధ్వర్యంలో సుమారు 72 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు .జాతీయ నులి పురుగుల నివారణ దినం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు , ప్రభుత్వ కళాశాల, అంగన్వాడీ కేంద్రాల లో 1 నుండి 19 సం ' లోపు మొత్తం 4163 పిల్లలకు 3991 మంది పిల్లలకు " ఆల్బెండ జోల్ " మాత్రలు పంపిణీ చేసినట్లు దినకర్ వెల్లడించారు. కార్యక్రమములో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

15న తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం ఇటీవల మరమ్మత్తు పనులు చేపట్టి ఆగస్టు 15వ తేదిన ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్లు ఇంచార్జ్ తహసీల్దార్ జాన్సన్ పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయం శిధిలావస్థలో ఉండటంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరమ్మత్తు పనులు చేపట్టి కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది కాంపౌండ్ వాల్ పనులు చేపట్టడం జరుగు తుందని అధికారుల ఆదేశాలతోనే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అక్కడే నిర్వహి స్తూ ఉండటంతో ఇప్పుడు పనులు పూర్తి కావడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆగస్టు 15న కార్యాలయంలోకి వెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికే ఆ కార్యాలయం సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది.

ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 88వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారథి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగించి సంఘటితశక్తిగా ముందుకు నడిపించే చోదక శక్తి అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అని వారన్నారు. బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చర నుండి మాతృభూమి విముక్తికై విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పొత్తిలలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా 'జన్మ హక్కు' అని చాటింది ఏఐఎస్ఎఫ్ అన్నారు. భారతదేశ విద్యార్థి లోకాన్ని ఏకం చేసి 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని, బెనారస్ విశ్వవిద్యాలయంలో పుట్టి, పెరిగి అశేష త్యాగాలు చేసి సుదీర్ఘ చరిత్ర కలిగి 88వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారు తెలిపారు. నాటినుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికై అలుపెరగని పోరాటాల నిర్వహిస్తూ ఎన్నో విజయాలను సాధించిన విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) అని వారు తెలిపారు. ప్రస్తుత మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణ, కాషాయకరణ చేయడానికి కుట్ర చేస్తూ విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే, భగత్ సింగ్ ,అంబేద్కర్, పెరియర్, నారాయణ గురు, వంటి వారి జీవిత చరిత్రలను మరియు డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తు బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మత్తత్వ భావాజాలాన్ని నింపుతున్నారని అటువంటి విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కొచ్చి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా వాళ్ళ విధానాలు ఉన్నాయని అందులో భాగంగానే రాష్ట్ర విభజన చట్టంలో 11 జాతీయ విద్యా సంస్థలను ప్రారం భించిన నిధులు కేటాయించక పోవడం వలన మెండి గోడలకే పరిమితమయ్యాయి అన్నారు. అనంతపురం సెంట్రల్ విశ్వవిద్యాలయంలో హాస్టల్ డిపార్ట్మెంట్ల కొరత వల్ల విద్యార్థులు వలస పోతున్నారని ఐఐటి, ఐసర్ లాంటి కేంద్ర విద్యా సంస్థలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. 3,4,5 తరగతులను హైస్కూల్స్‌లో విలీనం చేసి వేలాది పాఠశాలను మూసివేశారని, హై స్కూల్‌కి పోవడానికి రవాణా సౌకర్యాలు లేక డ్రాప్ అవుట్స్ సంఖ్య మరింత పెరుగుతున్నది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కామన్ ఎంట్రన్స్ నిర్వహించడం వలన రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో 50% పీజీ సీట్లు కూడా భర్తీ కావడం లేదు అని విద్యార్థులకు ఫెలోషిప్లు నిలిపివేసి విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు అడ్డుకట్ట వేశారని, జీవో నెంబర్ 77 తీసుకువచ్చి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారు అని వారు మండిపడ్డారు. ఇలాంటి అనేక విద్యా, వ్యతిరేక విధానాల వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదని, ఈ విద్యా, వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే విధంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం అవ్వాలని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు బి.అరుణ్, అకిరానంద్, వంశీ, మల్లికార్జున, లోకాభిరమ్ పాల్గొన్నారు.

వసుద వందనం దేశ సౌభ్రాతృత్వానికి పునాది

విశాలాంధ్ర-వేంపల్లె: వసుద వందనం దేశ సౌభ్రాతృత్వానికి పునాది వంటిదని నందిపల్లె సర్పంచు సులోచనమ్మ అన్నా రు. కేంద్ర మానవ వనరులు, క్రీడా మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా "మేరీ మాటీ - మేరీ దేశ్ " అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక వైయస్సార్ వివేకా నంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేంపల్లి మండలంలోని నందిపల్లి గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ భవనాల సము దాయంలో గురువారం వసుద వందనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్య క్రమానికి నందిపల్లె గ్రామ సర్పంచ్ సులోచనమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సులోచనమ్మ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించు టకు మానవ వికాసాన్ని అభివృద్ధి పొందించుటకు మొక్కలు నాటి పెంచుట ఎంతో సంతోషకరమని కొనియాడారు. ఏపీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మొక్కల సంక్షేమం, అభివృద్ధి మానవ జాతి వికాసానికి మొదటి మెట్టుగా ఉం టుందని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాన్ని మా గ్రామ ఆవరణంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎన్ఆర్ఐ, వైసీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా 75 మొక్కలను తీసుకొని వచ్చి గుంతలు త్రవ్వి నాటడం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి ,వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీకాంత్ రెడ్డి ,ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర ,పంచాయతీ సెక్రెటరీ విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జున మోడల్ స్కూల్లో ఘనంగా "ఇన్వెస్టిచర్" వేడుక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక మారుతీనగర్లోని నాగార్జున మోడల్ స్కూల్లో గురువారం 'ఇన్వెస్టిచర్' వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు నాగార్జున మోడల్ స్కూల్ చైర్మెన్ యం. శివశంకర్రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులను మణికర్ణిక, దుర్గావతి, నేతాజీ, సర్దార్ హౌస్లని నాలుగు గ్రూపులుగా చేసి గ్రూపులకు కెప్టెన్, వైస్ కెప్టెన్లు గాను, విద్యార్థులందరికీ సంబంధించి హెడ్బాయ్, హెడ్గార్లను కూడా నియమిం చారు. ఇలా ముఖ్యమైన విద్యార్థులందరినీ కలిపి 'స్టూడెంట్ కౌన్సిల్' ఏర్పాటు చేసి వారికి ముఖ్య అతిథులు బ్యాడ్జిలు ఇచ్చి బాధ్యతలు అప్పగించి వారిచేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చైర్మెన్ యం. శివశంకర్రెడ్డి సభనుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరాలంటే స్వీయ క్రమశిక్షణతో మెలగాలనీ, ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పనులను ఒక పద్ధతి ప్రకారం చేయడం ద్వారా జీవితంలో అత్యున్నత స్థానాన్ని చేరేటందుకు తోడ్పడతాయన్నారు. డైరెక్టర్ శ్రీదేవి ఉపన్యసిస్తూ విద్యార్థులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని అద్భుతజీవిత విధానం ద్వారా భవిష్యత్ దేశ నాయకులుగా ఎదగాలనీ, విద్యార్థినాయకులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇంకనూ ఈ కార్యక్రమంలో నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ వేణి, ప్రైమరీ ప్రిన్సిపాల్ సమీరా ప్రసంగించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వార్డు ఎన్నికల్లో ఒక టీడీపీ, ఒక స్వతంత్ర అభ్యర్థి ఏకగ్రీవం

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు మండలంలోని పంచాయతీ వార్డు ఎన్నికల్లో ఒక టీడీపీ, ఒక స్వతంత్ర అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా మరో వార్డుకు ఎవరో ముందుకు రావకపోవడం విశేషం. నందలూరు మండలంలోని మూడు గ్రామ పంచాయతీలకు వార్డు మెంబర్ల ఉప ఎన్నికల నామినేషన్ల ప్రకియ మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం జరిగింది. ఇందులో లేబాక గ్రామ పంచాయతీ లో మూడవ వార్డుకు నాగి వెంకట సుబ్బయ్య ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీనితో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా నాగి వెంకట సుబ్బయ్యను తెలుగుదేశం పార్టీ వారు బలపరిచడం జరిగింది. అదేవిధంగా పాటూరు ఒక్కటో వార్డుకు పసుపులేటి సౌజన్య ఒక్కరే దాఖలు చేశారు. దీనితో ఆమె స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా పాటూరు 10వ వార్డుకు ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు..

జడ్‌హెచ్‌డీసీ భూములకు పట్టాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జెడ్. హెచ్.డి.సి భూములకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ డిమాండ్ చేశారు. జెడ్‌హెచ్‌డిసి భూములకు అసైన్మెంట్‌లో పట్టాలివ్వాలి పోరుమామిళ్ల మండల పరిధిలోని టీ చల్లగిరిగల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని దళిత కుటుంబాలకు జెడ్‌హెచ్‌డిసి క్రింద భూములు ఇచ్చినారు. ఆ లబ్ధిదారులకు అసైన్మెంట్ కమిటీలో పేర్ల నమోదు చేసి పట్టాలు ఆన్ లైన్ రైతు భరోసా సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, ఉపాధ్యక్షులు వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం ఉదయం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట టి చల్లగిరిగల్ల భూముల లబ్ధిదారులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించా రు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అన్వేష్ వీరయ్య మాట్లాడుతూ 2005 సంవత్సరంలో హెచ్‌డిసి క్రింద టీ చలగిరిగల గ్రామ పంచాయతీ పరిధిలోని దళిత కుటుంబాలకు రెండు ఎకరాలు చొప్పున ప్రభుత్వ భూములు పంపిణీ చేశారు. ఆ భూములకు ఎస్సీ కార్పొరేషన్ క్రింద ప్రతి సంవత్సరం పన్ను లబ్దిదారులు కట్టుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రైతు భరోసా పంటల బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సదుపాయాలు కల్పించలేదన్నారు. అదేవిధంగా సబ్ డివిజన్ చేసి హద్దులు చూపించాలన్నారు. ఉచితంగా ప్రతి లబ్ధిదారునికి బోర్లు కరెంటు సౌకర్యం కల్పించాలని తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టి సల్లగిరిగల జెడ్ హెచ్ డి సి లబ్ధిదారులు బాలయ్య సుందరయ్య రామయ్య ఓబయ్య కీర్తన కళ్యాణి పాల్గొన్నారు.

కడప జిల్లా అభివృద్ధిపై అవినాష్ పోరు అభినందనీయం

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా అభివృద్ధిపై కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పోరాటం చేయడం అభినందనీయమని 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీలలో భాగంగా విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, బుందేల్‌కండ్ తరహాలో రాయలసీమ జిల్లా అభివృద్ధికి తదితర విభజన అంశాలు ఢిల్లీలో ప్రస్తావనకు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. కడప జిల్లా ప్రాంత సమస్యలపై దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల వాణి వినిపించే ఏకైక నాయకుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఒక్కరే అన్నారు. కరోనా సమయంలో అవినాష్‌రెడ్డి రైతులకు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. జిల్లా అభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటూ , ఈ ప్రాంత అభివృద్ధి లో తన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు జిల్లా లో ఎవ్వరైనా ఉన్నారంటే అది కేవలం వైఎస్ అవినాష్ రెడ్డి మాత్రమే అని అన్నారు. అటువంటి ప్రజా సేవకుడిని రాజకీయంగా ఎదుర్కొనలేక విపక్ష నేతలు తమ ఉనికి ని చాటు కోవడానికి లేని పోని విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

నులిపురుగులను నివారిద్దాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : నులి పురుగులు పాత్రల వలన విద్యార్థులు ఆరోగ్య పరంగా ఉంటారని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిద్దయ్య పేర్కొన్నారు. గురువారం నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఏపీ మోడల్ స్కూల్లో 450 మంది విద్యార్థులకు నీళ్లు పురుగు మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భోజనముందు చేతులు శుభ్రం చేసుకొని భోంచేయాలని అలాగే తీసుకున్న ఆహారంలో నాణ్యత ఉండాలని ఆహారం లోపించినప్పుడు అనారోగ్య పాలవుతారని ముఖ్యంగా ఆడపిల్లలు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. చుట్టు పరిసరాలు శుభ్రంగా ఉంటే మనుషులు ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి, శివశంకర్ రెడ్డి, వైఎస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ఏఎన్ఎం ఉమామహేశ్వరి, ఎంపిహెచ్ఓ కుమారి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాబోయ్ దోమలు..!

పూడికతో కాలువలు- దోమల వృద్ధికి నిలయాలు
కనిపించని ఫాగింగ్-రోగాల బారిన పురవాసులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో ముందస్తు చర్యలు లేకపోవడంతో దోమలు పురప్రజలపై తీవ్ర ప్రతాపం చూపుతూ వారు రోగాలబారిన పడేందుకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అంతటా దోమల బెడద అధికంగా ఉంది. ఇక్కడి నివాసితులు దోమల కడ్డీలు వెలిగించినా, రసాయనాలు వినియోగించినా అవి ఖాతరు చేయడం లేదు. మురుగునీటి కాలువలు దోమలకు ఆవాసాలుగా మారాయి. సహజంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే దోమల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా స్పందించకపోవడంతో ప్రజలు దోమకాటుకు గురై ముఖ్యంగా జ్వరాల బారిన పడుతున్నారు. వృద్దులు, పసిపిల్లలు అధికంగా ఇక్కట్లకు గురవుతున్నారు. టైఫాయిడ్, మలేరియా బారిన పడుతున్న వారి సంఖ్య అధికంగా ఉంటోంది. వీరు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా కుదేలవుతున్నారు.

పారని మురుగు: పట్టణంలోని వేంపల్లె రోడ్డు, ముద్దనూరు రోడ్డులలో మురుగుకాలువలు ఉన్నాయి. ప్రొద్దుటూరు రోడ్డు వైపు ఓ మేర కాలువలు ఉన్నాయి. అయితే ఎప్పటికప్పుడు వీటిలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో అవి పూర్తిగానిండి ఉన్నాయి. ఫలితంగా వర్షపునీరు ప్రవహించేందుకు వీలు లేకుండా పోయింది. కాలువల్లోని మురికినీరు దుర్గంధంగా మారి ముక్కుపుటాలు అదిరేలా దుర్వాసన వెదజల్లుతోంది.ఈ కాలువల్లో పాములు, తేళ్లు, జర్రులతో పాటు క్రిమికీటకాదులు సంచరిస్తూ నివాస గృహాలలోకి రావడం పరిపాటిగా మారింది. గురువారం కురిసిన వర్షానికి కడప రోడ్డులోని జాతీయ రహదారి పైనే నీరు మోకాటిలోతు నిలిచింది. ఈ నీటిని జిల్లా పరిషత్ గుంతలోకి మళ్లించేందుకు తవ్విన కచ్చా డ్రైన్ నిరుప యోగంగా మారింది. ఫలితంగా ప్రజాధనం వృధా అయినట్లేనని స్థానికులు గుర్తుచేస్తున్నారు. పురపాలిక పరిధిలోని మురుగు కాలువల్లో పూడికతీత పనులు ఏప్రిల్ మాసంలో చేపడుతామని గతంలో స్పష్టం చేసిన పురపాలిక అధికారుల మాటలు నీటిమీద రాతలే అయ్యాయి. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కూడా ఓ కౌన్సిలర్ కాలువల్లోని పూడికలను తొలగించకపోవడాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. గతంలో చిన్న చితక కాలువల్లోని వ్యర్థాలను పురపాలిక పారిశుద్య కార్మికుల చేతనే తొలగించేవారు. ప్రస్తుతం ఆ పనులు అటకెక్కాయి. గతంలో ప్రధాన కాలువలను ఓ మారు జేసీబీ సాయంతోను, మరోమారు ప్రొద్దుటూరు నుండి రప్పించిన కార్మికులతోను పూడికతీత పనులు చేయించిన విషయాన్ని పురప్రజలు గుర్తుకు తెస్తున్నారు. పూడికతీత పనులపై ఎవరైనా సభ్యులు ప్రశ్నిస్తే టెండర్లు పిలుస్తాం అనే మాట తప్ప ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాటిని తొలగించే పనులను చేపట్టకపోవడం గమనార్హం. మొత్తంగా ఎర్రగుంట్ల పట్టణం పారిశుద్య లోపం కారణంగా మురికికూపంలా కునారిల్లుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా నవ్విపోదురుగాక నాకేటి సిగ్గన్న తరహాలో పురపాలిక యంత్రాంగం మిన్నకుండిపోవడం పట్టణ ప్రజలు చేసుకున్న కర్మ కాబోలు.

వ్యక్తిపై పెట్రోలు పోసి నిప్పుపెట్టిన దుండగులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని కోనేటికాల్వ వీధిలో చంద్రశేఖర్ అనే వ్యక్తిపై పెట్రోలు పోసి నిప్పు పెట్టిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కోనేటి కాల్వ వీధిలోని స్థల వివాదం కారణగా బుధవా రం అర్థరాత్రి చంద్రశేఖర్‌పై కొందరు దుండగులు పెట్రోలు పోసి నిప్పు అంటించారన్నారు. బాధితునికి మెడ, గొంతు, వీపు భాగం బాగా కాలిపోయిందని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవిలు బాధితులకు అందచేశారు. గురువారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి క్రింద దాదాపు 17మంది బాధితులకు రూ.17లక్షల 5వేలు మంజూరైన చెక్కులను బాధితులకు అందిస్తు న్నామని తెలిపారు. ఈ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్లు బంగారు రెడ్డి, సీఎస్ ఖాజా, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, వడ్ల ఖలీల్, పాతకోట మునివంశీధర్‌రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మైసూరువారిపల్లి మెయిన్ విలేజ్ లో మరియు హరిజనవాడలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రగతి పథంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, తహశీల్దార్ బి.రామమోహన్, ఎంపిడిఓ జాషువా, ఎపిఎం రవికుమార్, ఎపిఓ ఉమా మహేశ్వర్, సర్పంచులు శ్రీరాం వినోద్, నాయని హరికృష్ణ రెడ్డి, ఎంపిటిసి లు పందేటి జనార్దన్ రాజు, బండారు మల్లికార్జున, బల్లెపల్లి మణి, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, విఆర్ఓ శంకరయ్య, విఆర్ఏ బత్తిన సుబ్రహ్మణ్యం, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, దామర్ల సిద్ధయ్య, డివి రమణ, వైసిపి యువ నాయకులు రూపేష్, రవి, శివాజీ, మౌల తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు కర్మాగారం రావాలంటే కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగా రం రావాలంటే అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మెన్ డా.ఎన్ తులసీరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ నియోజికవర్గ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సమన్వయ కమిటీ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం శర్మ అధ్యక్షత వహించగా, తులసీరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా తులసీరెడ్డి మాట్లాడు తూ జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగార నిర్మాణానికి కావలసిన అన్ని వనరులు చింతకొమ్మదిన్నె మండలంలోని కొప్పర్తి గ్రామ పరిధిలో, జమ్మలమడుగు, మైలవరం మండలాలలో కావాల్సినంత భూమి ఉందన్నారు. విభజన చట్టం ప్రకారం సెయిల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి, తొమ్మిదిన్నర సంవత్సరాలు అయిన నిర్మించకపోగా ఆర్థికంగా, సాంకేతికంగా కాదని కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరం అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం అవుతుందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అసెంబ్లీ స్థాయి సమన్వయ కమిటిని ఏర్పాటుచేశామని, పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేస్తామని సుబ్రమణ్య శర్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6సూత్రాల కార్యక్రమానికి అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటి సభ్యులు నజీర్, సైమన్, జీలానీ బాషా, మహమ్మద్ రఫీ, ఖాజాపీర్, లీలావతి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి : ఆర్డీఓ

విశాలాంధ్ర-రాజంపేట :భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్డీవో రామకృష్ణ రెడ్డి కోరారు. గురు వారం ఆర్డీవో తన ఛాంబర్ లో అధికారులతో స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించారు. ఎప్పటిలా అధికారుల సమన్వయంతో గత ఏడాది జరిగిన విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు. ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంతో పాటు పరిసరాలలో జండా అలంకరణలు, సాంస్కృతిక వేడుకలు, సేవా అవార్డుల ప్రదానం వంటి బాధ్యతలు అధికారులు సమన్వయంతో నిర్వహించేలా సంసిద్దులు కావాలన్నారు. ఉదయం పతాకావిష్కరణ, గాడ్ ఆఫ్ హానర్, ప్రధాన ప్రసంగం ముగిసిన అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కలాశాలల విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శిస్తారన్నారు. మధ్యాహ్నానికి వేడుకలు పూర్తి చేయాలని నిర్దేశించారు. విద్యార్థులకు శ్రమ కలిగించక త్రాగు నీరు, నీడకై షామియానా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్‌ఆర్ కడప జిల్లా



డ్వాక్రా మహిళలే లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలు

అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి అన్బురాజన్ సూచన

విశాలాంధ్ర-కడప : సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతూ అమాయక మహిళలను లక్ష్యంగా చేసుకుని రూ.లక్షలు దోచుకుంటున్నారని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ సూచించారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి అనుమానం రాకుండా సైబర్ నేరగాళ్లు తాము కలెక్టర్ కార్యాలయం నుండి మాట్లాడు తున్నామని చెబుతారని ఎస్.పి తెలిపారు. తెలుగు భాషలో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పేరిట డ్వాక్రా మహిళలకు వారు చెల్లించిన వడ్డీ ని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోందని, మీ ఖాతా లో కొంత నగదు నిల్వ ఉండాలని డ్వాక్రా మహిళలకు ఫోన్ చేసి చెబుతారని ఎస్.పి వివరించారు. తమ 'ఫోన్ పే' ఖాతాలో నగదు నిల్వ లేదు అని మహిళలు చెబితే ప్రభుత్వం డబ్బులు ఇస్తామన్నా..ఖాతాలో డబ్బులు లేకపోవడం ఏంటని అమాయక మహిళలను కించపరిచేలా మాట్లాడుతారన్నారు. డ్వాక్రా గ్రూప్ లో మీకు తెలిసిన ఇతర సభ్యులను కాన్ఫరెన్స్ కాల్ ద్వారా కలిపి మాట్లాడించాలని చెప్పి డబ్బులున్న ఖాతాలలోని నగదును క్షణాల్లో తమ ఖాతాల్లోకి మార్చుకుని దోచుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్.పి తెలిపారు. అంగన్ వాడీ మహిళల ఫోన్ నెంబర్లను సేకరించి ఇలాంటి మోసాలకు పాల్పడుతు న్నట్లు తెలిసిందని ఎస్.పి వివరించారు. ఇలాంటి మోసగాళ్ల బారిన పడి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ www.cybercrime.gov.in ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో, టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి సూచించారు.

పేదలకు సాగుభూములు పంపిణీ చేయాలి

14న కలెక్టరేట్ ఎదుట ఆందోళన: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : అర్హులైన పేదలకు సాగు భూమి పంపిణీ చేసేందుకు అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించకుండా ఇన్చార్జి మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీవోల నేతృత్వంలో మొక్కుబడిగా అసైన్మెంట్ నిర్వహించి అధికార పార్టీకి చెందిన నేతలు బినామీల పేరుతో వేల ఎకరాల భూములను కబ్జాకు రంగం సిద్ధం చేశారని అధికారులు అధికార పార్టీ వైఖరికి నిరసనగా ఆగస్టు 14న కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండెకరాల సాగు భూమి పంచడానికి నిరాకరిస్తున్న అధికారులు, అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు రెవిన్యూ రికార్డుల ఆధారంగా విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, దేవాదాయ, భూదాన, ఇనాం, వక్స్, అసైన్మెంట్ భూములపై తప్పుడు పత్రాలను సృష్టించి ఆక్రమించి అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అసైన్మెంట్ కమిటీ సమావేశాలు విధిగా నిర్వహించి ఎమ్మెల్యే నేతృత్వంలో ఆర్.డి.ఓ, ఎమ్మార్వో, గుర్తింపుపొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి అర్హులైన పేదలకు రెండెకరాల సాగు భూమి పంపిణీ మినహా గత 12 సంవత్సరాలుగా అసైన్మెంట్ సమావేశాలకే నోచుకోలేదన్నారు. దశాబ్దాల తరబడి సాగులో ఉన్నప్పటికీ పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడం స్థానిక అధికారపార్టీ నేతల ప్రోద్భలంతో తహసిల్దార్లకు భారీ నజరానాలు ముట్టజెప్పి తమ పేర్లతో ఆన్లైన్లో నమోదు చేయించుకుంటున్నారన్నారు. గతంలో అసైన్మెంట్ ఆక్ట్ ప్రకారం అసైన్మెంట్ కమిటీలో ఆమోదం పొంది, డి.కె.టి పట్టాతో పాటు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతు అమ్మడం గాని కొనడం గాని చెల్లదని స్పష్టంగా ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన నూతన విధానాల వల్ల భూఆక్రమణదారులు యదేచ్ఛగా క్రయ, విక్రయాలు కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో నిషేధిత భూముల జాబితాలో ఉన్న ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, దేవాదాయ, భూదాన, ఇనాం, వక్స్, అసైన్మెంట్ భూములను రిజిస్టర్ చేయకూడదని ఉన్నప్పటికీ జగన్మోహన్ ప్రభుత్వం కలెక్టర్లకు అధికారాలు ఇచ్చి అధికార పార్టీ నేతలకు రిజిస్టర్ చేస్తున్నారని ఆరోపించారు. పేదవాడు విధిలేక జానెడు జాగాలో గుడిసె వేసుకున్నా, రెండెకరాలు గుట్టపోరంభోకు సాగుచేసుకున్నా ఆగమేఘాల మీద తహసిల్దార్లు, పోలీసులు వచ్చి అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపుతున్నారని అదే భూములను కొంతమంది పెద్దమనుషులు రెండెకరాలు పట్టాభూమి కొనుగోలు చేసి చుట్టూ ఉన్న ప్రభుత్వ వంక, చెరువు పోరంబోకు 10 ఎకరాలను ఆక్రమించి కంచెవేసి సోలార్ పెన్సింగ్తో ఎస్టేట్ ఏర్పాటు చేసుకున్నా అటువైపు కూడా తహసిల్దార్లు గాని, పోలీసులు గాని వెల్లకపోవడం విచారకరమన్నారు.

ముఖ్యమంత్రి తన ఆర్థిక అరాచకం వల్ల ఏర్పడుతున్న లోటును పూడ్చుకునేందుకు గాను పేదలకు గతంలో ఇచ్చిన పక్కాగృహాలపై ఓటిఎస్ విదానం అమలుకోసం లబ్ధిదారులు ఓటిఎస్ ద్వారా డబ్బుచెల్లిస్తే ప్రభుత్వం ఇచ్చే అగ్రిమెంట్ పత్రాలను తనకాపెట్టుకోవచ్చు, అమ్ముకోవచ్చు అనే ప్రకటన భూకబ్జాదారుల అక్రమాలకు రెక్కలొచ్చాయన్నారు. భవిష్యత్లో అసైన్మెంట్ భూములను, డికెటి భూములను అమ్ముకోవచ్చు కొనుక్కోవచ్చు రిజిస్టర్ అవుతాయని నమ్మబలుకుతూ యదేచ్ఛగా ఆక్రమిస్తున్నారన్నారు. అధికారులు అధికార పార్టీ నేతల అండదండలతో రియల్ మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.ఆంజనేయులు, ఎన్.వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా స్వాతంత్ర్యదినోత్సవ ఉత్సవాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల మండలంలో ఈ నెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు నా భూమి-నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం వంటి కార్యక్రమాలను ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా విస్తృతంగా చేపట్టారు. గురువారం మండల పరిధిలోని నిడిజువ్వి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, సర్పంచ్ అనురాధతో పాటు మండల ప్రత్యేక అధికారి బ్రహ్మయ్య, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, ఏపీఓ నాగసులోచన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు దేశ సేవకు పునరంకితం అవుతామని ప్రతిన బూనారు. గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వక్తలు వివరించారు.

భగవద్గీత ప్రవచనం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని సరస్వతి విద్యామందిరంలో గీతాజ్ఞాన యజ్ఞం కార్యక్రమంలో భాగంగా గురువారం భగవద్గీత ప్రవచనం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వరూపానందగిరి స్వామి జీవితం-భగవద్గీత అను అంశంపై విశదీకరించారు. మానవ జీవిత లక్ష్యం, జీవన విధానం తదితర అంశాల గురించి భగవద్గీత ద్వారా తెలుసు కోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవరచు కోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు గువ్వల గంగాధర్, పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, అధ్యాపకురాలు నాగేంద్రమ్మ, భగవద్గీత ధర్మ ప్రచార సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం:సర్పంచ్ వరలక్ష్మీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని సున్నపురాళ్లపల్లె గ్రామ సర్పంచ్ తొడిమె వరలక్ష్మీ పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమాన్ని గురువారం గ్రామంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పర్యవేక్షకులు తొడిమె మణినాథరెడ్డి, ప్రభుత్వ సిబ్బందితో కలిసి సర్పంచ్ వరలక్ష్మీ మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ మొక్కల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంపై మక్కువ పెంచుకోవాలని ఆమె సూచించారు.

చంద్రబాబుపై కేసు నమోదు చేయడం దుర్మార్గం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చంద్రబాబునాయుడుపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి దుర్మార్గమైన చర్య అని పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఇది దుర్మార్గమైన చర్య అని రాజంపేట పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ అన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలంలోని కొండమాచుపల్లె గ్రామంలో రాజంపేట టీడీపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు ఆదేశాల మేరకు కొండమాచుపల్లె గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ గ్రామానికి చెందిన ఎంపీ కృష్ణయ్య, మామిళ్ల శ్రీహరి, ఆలూరి వెంకటసుబ్బయ్య, బివి రమణ, ఎంవి రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టోను గడపగడపకు తిప్పి అలాగే పాంప్లేట్లు పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ఉన్నం కిరణ్‌కుమార్, వీరాంజనేయులు రెడ్డి, మీనుగ వెంకటరమణ, నడింపల్లె మౌలాలి, మైనార్టీ నాయకుడు షేక్ షఫీ, బిట్టా చంద్రశేఖర్, సోమిశెట్టి వెంకటసుబ్బయ్య, సోమా రమణ, సోమా శీను, ఎంపీ వెంకటసుబ్బమ్మ, బీమిశెట్టి జయమ్మ, బొబ్బిలి, కొండమాచుపల్లె గ్రామ ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులి పురుగుల మందు పంపిణీ

విశాలాంధ్ర - చెన్నూరు : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చెన్నూరు తూర్పు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు నులిపురుగుల మందు పంపిణీ చేశారు. టాబ్లెట్లు ఆశా వర్కర్లు, మహిళా పోలీసులు కలసి వేశారని ఆయన చెప్పారు. విద్యార్థులు ఆహారం తీసుకునేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కుని ఆహారం తీసుకోవాలని తెలియజేశారు, అదేవిధంగా వ్యక్తిగత శుభ్రత కూడా ఎంతో అవసరమని, వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఎలాంటి జబ్బులు దరిచేరవని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఎన్ భాస్కర్ రెడ్డి ఎంపీడీవో సురేష్ బాబు డాక్టర్ చెన్నారెడ్డి ఏపిఎం గంగాధర్ ఆశ వర్కర్, కే ,అనసూయ, పాల్గొన్నారు.

విధ్వంసం సృష్టించేందుకే చంద్రబాబు దాడులు: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమలో విధ్వంసం సృష్టించేందుకే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దాడులు చేయిస్తున్నారని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు రసూల్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న రాయలసీమలో ఏదో ఒక అలజడి సృష్టిస్తే తప్ప చంద్రబాబు కు నిద్ర పట్టలేదన్నారు. ఇందుకు అన్నమయ్య జిల్లా అంగళ్లు, పుంగనూరు ప్రాంతాలలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం ఓ ఉదాహరణ అన్నారు. పోలీసులపైనే దాడులు చేయించే స్థాయికి చంద్రబాబు వచ్చారంటే ఇక అధికారంలోకి వస్తే మరెంత బీభత్సం సృష్టిస్తారోనన్న భయం ప్రజల్లో నెలకొందన్నారు. తనకు 45ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న పెద్ద మనిషి చంద్రబాబు ఇలా దాడులకు ఉసిగొల్పడం ఎంత మాత్రం సమంజ సంకాదన్నారు. ముందస్తు పథకం ప్రకారమే పుంగనూరు, అంగళ్లు ప్రాంతాలల్లో కవ్వింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. పోలీసులు చట్టపరంగా వ్యవహరించి అన్ని కోణాలల్లో దర్యాప్తు చేసిన తర్వాత నిజాలు వెలుగు చూడంతో చంద్రబాబును ఏ-1 నిందితుడిగా అభియోగం మోపి కేసు నమోదు చేశా రన్నారు. 2019 ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా జగన్ ప్రజాసంకల్పం పేరిట పాదయాత్ర చేపట్టారని, కానీ రాష్ట్రంలో ఎక్కడా ఓ చిన్న సంఘటన కూడా జరుగలేదన్నారు. రాబోవు ఎన్నికలలో వైసీపీకే ప్రజలు పట్టం కడతారన్న కొన్ని సర్వేలు తేల్చిచెప్ప డంతో చంద్రబాబుకు కంటిమీద కునుకు కరువైందన్నారు. దీంతో ఎటూ పాలు పోక విధ్వంసాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రాజెక్టుల పేరిట చేపట్టిన పర్యటనలు ఆపాలని, లేదంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హితవు పలికారు.

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర - చెన్నూరు : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఐటీడీపీ చాంపియన్ యామల మణికంఠ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి మీద వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడులు చేయడం అమానుషం ,చిత్తూరు జిల్లాలో అల్లర్లు సృష్టించిన వైసీపీ నేతలు బంద్ ప్రకటించటం చూస్తే దొంగే దొంగ అన్నట్లుగా ఉంది ,చిత్తూరు జిల్లాలో పలు పట్టణాలలో బంద్ సందర్భంగా షాపుల మీద దాడులు చేయడం, బలవంతంగా మూసేఇంచడం సిగ్గుచేటు అన్నారు. అమర్ రాజా బస్సును ఆపి టైర్లలో గాలి తీయడమే గాక బస్సులో ఉన్న ఉద్యోగుల పై దాడులు చేయటం ను తీవ్రంగా ఖండిస్తున్నామని,వైసిపి ప్రభుత్వ వేధింపులు భరించలేకనే అమర్ రాజా కంపెనీ ఇప్పటికే తెలంగాణకు వెళ్ళిపోయిందన్నారు. చంద్రబాబునాయుడు, కార్యకర్తలపై దాడులు జరిగితే సహించి ఊరికునేది లేదన్నారు. 2024లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తుంది అప్పుడు ఇప్పుడు నేరాలు చేసిన వారు మూల్యం చెల్లించుకుంటారన్నారు. పోలీసులు చట్టపరంగా వ్యవహరించి టిడిపి నాయకుల మీద దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు నేతల మీద కేసు నమోదు చేయాలని ఆయన కోరారు.

ఘనంగా భాస్కర్ వర్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 11వ డివిజన్ వైఎస్‌ఆర్సిపి యువ నాయకులు కె భాస్కర్ వర్మ జన్మదిన వేడుకలు డివిజన్లోని కార్యకర్తల నడుమ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ డివిజన్ ప్రజలు రుణం తీర్చుకోలేనిదని అన్నారు. మీ అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ నాకు కావాలని కోరారు. అనంతరం వైసీపీ యువ నాయకులు చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ 11వ డివిజన్లో ఏ సమస్య వచ్చినా మాకు ముందుండి నడుస్తున్న భాస్కర్ వర్మ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మరెన్నో పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మౌలాలి సందాని మల్లికార్జున్ బత్తల భాస్కర్ సహదేవ్ సూరి కృష్ణమూర్తి మహేష్ డివిజన్లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిరుధాన్యాలే సిరి ధాన్యాలు

విశాలాంధ్ర-పులివెందుల: చిరు ధాన్యాలే సిరి ధాన్యాలని ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డాక్టర/ ఎమ్ఎస్ బేగ్ అన్నారు. పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, రమణప్ప సంత్రంబడి పాఠశాలల్లో చిరు ధాన్యాలపై 10వ తరగతి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులు చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో చిరుధాన్యాల దినోత్సవం జరుపుకో వడం దేశానికే గర్వకార ణమన్నారు. చిరుధాన్యాలలో మంచి పోషక విలువలు ఉన్నందున ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక బిపి, షుగర్ వ్యాధిగ్రస్తు లకు ఇవి దివ్య ఔషదంలా పనిచేస్తాయన్నారు. వీటిని వినియోగించడం వల్ల నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలను ఆరోగ్య ప్రదాయనిగా పిలుస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏడుకొండలు, రామిరెడ్డి, పావనదీప్తి, కళాశాల సిబ్బది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వీరుల సేవలకు వందనం

విశాలాంధ్ర-వేంపల్లె: దేశ భద్రత క్షేమం కోసం అహర్నిశలు విశేష సేవలు చేసిన మాజీ సైనికులను గౌరవించుట జరిగినదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాం జనేయులు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారంగా "మన మట్టి - మన దేశం " కార్యక్రమంలో భాగంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో వీరుల సేవలకు వందనం కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కెప్టెన్ జోసఫ్ మనోహర్ మాట్లాడుతూ తన 31 సంవత్సరాల సేవలో తాను పొందిన అనుభవాలను , యుద్ధ సమయంలో వారి పాత్రను విపులముగా వివరించి విద్యార్థుల ను అధ్యాపకులను దేశభద్రత కొరకు ఎలా జీవించాలో ఉత్తేజితం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి సైనికుడు వీరభైరవరెడ్డి మాట్లాడుతూ తల్లిదం డ్రులను గౌరవిస్తూ భరతమాత ముద్దుబిడ్డలుగా దేశ సేవ కోసం ముందుకు రావాల ని పిలుపునిచ్చారు. తదుపరి వారి సేవలను జ్ఞాపకం చేసుకుంటూ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర ,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్స్ డాక్టర్ ఓబుల్ రెడ్డి , డాక్టర్ మల్లేశ్వరమ్మ ,అధ్యాపక అధ్యాపకేదర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొని జాతీయ గీతం అనంతరం కార్యక్రమం ముగిసింది.

నులిపురుగు మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్స్, జూనియర్ కాలేజీలు, అప్పర్ ప్రైమరీ పాఠ శాలల పరిధిలోని విద్యార్థిని, విద్యా ర్థులకు, బడికి రాని పిల్లలకునులిపు రుగుల మాత్రలు మింగించినట్లు బి. కోడూరు వైద్యాధి కారులు డాక్టర్ వినీత్ కుమార్ రాజు, డాక్టర్ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 2948మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను 2875మంది విద్యార్థులు ఆల్‌బెండజోల్ మాత్రలు మింగడం జరిగింది. 97.5శాతం టార్గెట్ సాధించినట్లు వైద్యాధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమం సూపర్‌వైజర్ పర్యవేక్షణలో జరిగింది. మిగిలిన విద్యా ర్థులకు ఈ నెల 17వ తేది జరిగే మా పప్ డే లో నులిపురుగుల మాత్రలు మింగిస్తా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగమణి, ఆరోగ్యవిస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్య వేక్షకులు జాన్ విలియం, పాల్గొని ఆరోగ్య విద్య ద్వారా వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్, డ్రై డే, ఫ్రైడే ను గురించి వివరించి నట్లు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి తెలియ జేశారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-కడప : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మునిసిపల్ హై స్కూల్, గాంధీ నగర్ నందు గల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలో కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చందు ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగిం చారు. విద్యార్థిని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత మరియు నులిపురుగుల వలన సంభవించే దుష్పరిణా మములను పిల్లలకు తెలియజేశారు. మరియు డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ పిల్లల పరిశుభ్రత కలిగి, క్రమశిక్షణతో ఉండాలని, బాగా చదువుకోవాలని, మంచి పోషకాహారాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బి ఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం వెంకట చంద్రారెడ్డి, కడప డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లక్ష్మీకర్, డిప్యూటీ డెమో రమణమ్మ ,నవీన్, రమణ, ఆర్ బి ఎస్ కే స్కూల్ హెడ్మాస్టర్ సుజాతమ్మ, ప్రసాద్ ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

ముస్లిం ఐక్యవేదికను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముస్లిం సమాజాన్ని చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈనెల 27వ తేదిన గుంటూరులో నిర్వహించే సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ముస్లిం ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడాతూ ఇప్పటికే ముస్లిం ఐక్యవేదిక పలు కార్యక్రమా లు నిర్వహిస్తూ అన్ని విధాల వెనుకబడిన ముస్లిం సమాజ అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఐక్య వేదికలోని ప్రతి ఒక్కరూ సెక్యులర్ వాదులమని, పార్టీలు, వర్గాల కు అతీతంగా ఇది పనిచేస్తుందని తెలిపారు. అనంతరం నగర ప్రముఖులు, సంఘ సేవకులు సలావుద్దీన్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ముస్లిం సమాజాన్ని ఒకతాటిపైకితెచ్చి సమస్యలపై చర్చించేందుకు ఈనెల 27న గుంటూరులో సమావేశ నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. తాము చేసే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకా రం అదించాలని కోరారు.ఈ సమావేశంలో ముస్లిం ఐక్య వేదిక నాయకులు అబ్దుల్ కలాం, అబ్దుల్ అజీజ్, సయ్యద్ ఖలీల్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం రాక పడరాని పాట్లు

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల మొత్తం 22గ్రామాలె ముంపునకు గురయ్యాయి. వాటిలో ముచ్చుమర్రి గ్రామం ఒకటి. ప్రాజెక్టు ముంపు కింద గ్రామంలోని ఇళ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన బాధితుల్లో వేంపల్లి మునిలక్షుమ్మ ఒకరు. ఈమె మానసిక వికలాంగురాలు. ఈమె తల్లి పార్వతమ్మకు చెందిన ఇళ్లు ఎమ్-31 పేరున గెజిట్ జరగడంతో నష్టపరిహారం అందచేశారు. కానీ అప్పట్లో అధికారుల అలసత్వం వల్ల ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ కోసం సోషియో ఎకనమిక్‌సర్వే నందు ఇద్దరి పేర్లు నమోదు చేయలేదు. ఇళ్లు కోల్పోయి, అన్ని ఆధారాలు ఉన్నప్పటికి పరిహారం అందకపోవడం తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు మానసికంగా ఎంతో కుమిలి పోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి తిరిగి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఏ ఒక్కరు స్పందించలేదని బంధువులు ఆరోపిస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం తల్లి పార్వతమ్మ మరణించడం జరిగింది. ముందే డబ్బులు రాక, ఆపైన మానసిక వికలాంగురాలు ఇక తల్లిదండ్రులు మరణించడంతో ఆదరణ లేక ఇబ్బందులు పడుతుంటే తన సోదరికి వివాహం ఐనప్పటికి తనవద్దకు చేరింది. ఇలాంటి వారి పరిస్థితి అధికారులు స్వయంగా పరిశీలించి న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్థులు కోరుతున్నారు.

పిల్లలందరు అల్‌బెండజోల్ మాత్రలు వేయించుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 1సంవత్సరం నుండి 19సంవత్సరాల లోపు పిల్లలందరు తప్పకుండా అల్బండజోల్ మాత్రలు తప్ప కుండా వేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధి కారిణి డా.ఎస్ హిమబిందు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పురపాలక ప్రాథమిక పాఠశాల నందు జాతీయ నులిపురుగుల నిర్మూళన దినం సంధర్భంగా 182మంది పిల్లలకు అల్‌బెండజోల్ మాత్రలను వైద్యాధికారిణి హిమబిందు మింగించ డం జరిగింది. హ్యాండ్‌వాష్, పరిసరాల పరిశుభ్రతపై అవగాహణ కల్పించారు. అనంతరం ఎన్డీడీ మానిటరింగ్ అధికారులు డా.అనూష, జమీర్, రామమూర్తి విధ్యార్ధులకు పలు సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్డీ సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీ(ఏఎన్ఎం) జ్యోతి, ప్రధానోపాధ్యాయులు ఖాసీం, ఉపాధ్యాయులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ప్రదర్శన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేటు పాఠశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదర్‌వల్లి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆల్బెండాజోల్ మాత్రలను వినియోగిం చడం ద్వారా ప్రయోజనం చేకూరుతుందన్నారు. నులిపురుగుల నివారణకు ఈ మాత్రలు ఉపకరిస్తాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని బాధ్య అధికారులు, సిబ్బంది విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు కార్యక్రమానికి సంబందించిన గోడపత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, మండల విద్యాధికారి శివప్రసాద్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు శ్రీనాథ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే...

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక అంకాలమ్మగుడి ఎదురుగా ఓ ప్రైవేటు ఆసుపత్రి, ఓ ప్రైవేటు పాఠశాల ఉంది. అక్కడి వెళ్లాలంటే చిన్నపాటి కాల్వ దాటుకుని వెళ్లాల్సి ఉంది. కాల్వపై సిమెంటు రోడ్డు వేశారుకానీ సైడు మాత్రం అలాగే ఉంది. మురుగునీరు ప్రవహిస్తూ ఉంటుంది. ఆ మార్గంలో జాగ్రత్తగా గమనిస్తూ వెళితే పర్వాలేదు. ఆదమరిస్తే కాల్వలో పడిపోయే అవకాశం ఉంది. ఈ పరిస్థితి చాలా కాలం నుంచి ఉంది. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదనే వారు కొందరు. ఇదిలావుండగా పులివెందుల పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించి ఆ మేరకు నిదులు కూడా పుష్కలంగా విడుదల చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే మురుగుకాల్వలను సిమెంటుతో కప్పివేయాల్సిన అవసరం ఉంది. అధికార యంత్రాంగం స్పందించి అంకాలమ్మగుడి ఎదురుగా పొంచివున్న మురుగుకాల్వను సిమెంటు ద్వారా మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

రెండవ దశ రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో రెండవ దశ రీసర్వే ప్రక్రియను ఆగస్టు 31వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతి సిసిఎల్ఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే, సర్వే రాళ్ల నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ తదితర అంశాలపై సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్, సీసీఎల్ఏ అదనపు ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, తదితరులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రెండవ దశ రీ సర్వే పక్రియలో భాగంగా 43 గ్రామాలకు గాను 27 గ్రామాలలో పూర్తయిందని, మిగిలిన గ్రామాలలో ఆగస్టు 31వ తేదీ లోపు రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. మొదటి దశ సర్వే రాళ్ల నాటే ప్రక్రియ 73 గ్రామాలలో పూర్తయిందని, రెండవ దశలో సర్వే రాళ్ల నాటే ప్రక్రియకు సంబంధించి 43 గ్రామాలకు గాను 7 గ్రామాలలో పూర్తి కాగా మిగిలిన గ్రామాలలో సెప్టెంబర్ 10లోగా సర్వేరాళ్ల నాటే ప్రక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.

5,10 వార్డులకు మొదటిరోజు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గాలివీడు: గాలివీడు గ్రామపంచాయతీ 5,10 వార్డులకు ముందున్న వార్డు సభ్యులు మృతి చెందడంతో తిరిగి ఎన్నికల కమీషన్ ఎలక్షన్ కొరకు నామినేషన్ స్వీకరన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రిటర్నింగ్ అధికారిగా మండల విద్యాధికారి శ్రీనువాసులు సమక్షంలో గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను 5 వ వార్డుకు పి.మాతమ్మ, 10వ వార్డుకు టి.వెంకటరత్నం నామినేషన్ దాఖలు చేశారు. మొదటిరోజు ఈ రెండు వార్డులకు గాను ఒక్కొక్క నామినేషన్ లు రావడం జరిగిందని రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశారు.

సుదర్శన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర-రామాపురం: రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూ షన్ జిల్లా సుదర్శన్ రెడ్డి నీ గురువారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డిలు కలిసి పుష్ప గుచ్ఛంతో అభినందించారు. రాష్ట్రంలో పలు కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేటట్లు చూడాలని ఆయను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డిని, ధర్మా రెడ్డిని జిల్లా సుదర్శన్ రెడ్డి శాలవ కప్పి సన్మానించారు.

టీడీపీ మహిళా శక్తుల నియామకం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా చంద్రకళకి, రాజంపేట పార్లమెంటరీ కార్య నిర్వాహక కార్యదర్శిగా స్వాతిని నియమించినట్లు రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఇరువురు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నందుకుగాను వీరు పార్టీకి అం దించిన సేవలను గుర్తించి వీరు ఇరువురికి మహిళా విభాగంలో కీలకమైన బాధ్యతలు అప్పగిస్తూ మరియు రాయచోటి నియోజకవర్గ మహిళా శక్తి ప్రచార రథసార ధిగా చంద్రకళకు మరో బాధ్యత అప్పగించినట్లు తెలిపారు.

కరెంటు కోతలపై గుర్రంకొండ యువత నిరసన

విశాలాంధ్ర -గుర్రంకొండ: పట్టణంలో గత మూడు రోజుల నుంచి విద్యుత్ కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బుధవారం రాత్రి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జి వై డబ్ల్యు యువకులు మాట్లాడుతూ పట్టణాలలో విద్యుత్ సరఫరా సజావుగా అందించడం గ్రామాలలో కోతలు ఎందుకని ప్రజలంతా ప్రభుత్వానికి తగు సమయంలో బిల్లు చెల్లించుతున్నా, పట్టణం, పల్లెలని తారతమ్యాలు ఎలా చూపిస్తారని ఆవేదన తెలిపారు. అక్కడ ఉన్న అధికారి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో యువకులు వెనుదిరిగారు.

ఆటో ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : ఆటో ఢీకొని ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం సాయంత్రం రామసముద్రం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు. మండలంలోని మూగవాడి గొల్లపల్లికి చెందిన వంశీ (20), సలీం (20) ద్విచక్ర వాహనములో రామసముద్రం మండలంలోని పైగడ్డకు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వస్తుండగా మార్గ మధ్యంలోని దాసర్లపల్లి వద్ద ఆటో వేగంగా వచ్చి బైకును ఢీకొనడంతో స్కూటర్లో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి రోడ్డుపై పడి ఉన్న బాధితులను 108 వాహనములు చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు. ఘటనపై రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ముక్తార్ అలీఖాన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -గుర్రంకొండ: వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి సగ్రీన్ ముక్తియర్అలీ ఖాన్ గోల్డెన్ ప్లాజాకళ్యాణ మండపంలో కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు పెద్ద ఎత్తున మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు కళ్యాణ మండపం చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి పంచబెట్టారు విందు ఏర్పాట్లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో. మదనపల్లి జడ్పిటిసి ఉదయ్ కుమార్ వైఎస్ఆర్సిపి నాయకులు వినాయక కదిరి చైర్మన్ సాదిక్ రాష్ట్ర హచ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్ షా మండల ప్రత్యేక అహానిధులు యోగేంద్ర ఆర్ బి కె చైర్మన్ జయచంద్రారెడ్డి సుధీర్ రెడ్డి సర్పంచ్ మస్తాన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ నక్క చంద్రశేఖర్ జ్యోతి రెడ్డి ముదివేడు సర్పంచ్ ఫిరోజ్ ఖాన్ పీలేరు సర్పంచ్ హబీబ్ హబీబ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 లో భాగంగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ గిరీష ప్రతి పీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేస్తున్నామని వివరించారు. అలాగే జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 పెండిన్సి ల పై, గ్రీవెన్స్ ల పరిష్కారాల గురించి వివరించారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితాను తయారీలోను ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

వారాహిని అడ్డుకుంటే ఆందోళనలు : జనసేన

విశాలాంధ్ర- మదనపల్లి: విశాఖపట్నం లో జరగబోయే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర అడ్డుకుంటే రాష్ట్ర అగ్నిగుండం అవుతుం దని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ హెచ్చరించారు. గురువారం మైఫోర్స్ మహేష్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ క్యారెక్టర్ లేని అంబోతు అంబటి రాంబాబు, గట్కా కొడాలి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా మంత్రి అని చెప్పుకోవడానికి సిగ్గుతో తల దించుకునే రోజా, క్యారెక్టర్ లేని అమరనాథ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, చిరంజీవి విమర్శించే స్థాయి మీది కాదని, చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికుల ఎంతో సహనంతో వున్నా అనవసరంగా రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని ఆయన సూచించారు. పవన్ కళ్యాణ్ తో పెట్టుకోవడం ప్రభుత్వ పతనానికి నాంది అన్నారు. ఈ సమావేశంలో వీర మహిళలు మల్లిక, సునీత, శోభ, రూప, శ్రీనాథ్, రమణ, అప్సర్, సల్మాన్, దేవ, లక్ష్మీపతి, ప్రశాంత్, పవన్ తదితరాలు పాల్గొన్నారు.

రైతులకు పంటకోత ప్రయోగాలపై శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో గురువారం పంటకత ప్రయోగా లపై రైతు భరోసా కేంద్రం సిబ్బందికి ఏఎస్ఓ నాగార్జున, వ్యవసాయాధికారి నాగమణి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగు, ఏఏ పంటలకు ప్రయోగాలు నిర్వహించాలి, రైతులు వివరాలను ప్రభుత్వ యాప్స్ నమోదుచేసే విధానం, ఇన్సూరెన్స్, స్థూల దేశీయోత్పత్తి రంగాలకు వ్యవసాయ రంగం యొక్క ప్రాముఖ్యత ప్రతిబింబించే విధానం, వీటన్నింటి ప్రయోజనాలను నాగమణలు క్షుణంగా వివరించారు.

మిట్స్‌లో అధ్యాపకులకు ఐఎస్ఓ సర్టిఫికేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో అధ్యాపకులకు ఐఎస్ఓ సర్టిఫికేషన్‌పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సంతోష్ కుమార్, లీడ్ ఆడిటర్, విజయనగరం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐ ఎస్ ఓ ధృవీకరణ ఒక వ్యాపారానికి అనేక విధాలుగా సహాయ పడుతుంది అని, ఇది ఏ వ్యాపారానికైనా వర్తిస్తుందని అన్నారు. ఐ ఎస్ ఓ ఒక సంస్థ నాణ్యత, భద్రత, సామర్థ్యం మరియు పనితీరును నిర్ధారించడానికి మరియు నియమాలు, మార్గదర్శకాల సమితిని నిర్దేశిండానికి ఒక మంచి మార్గమన్నారు. ముక్యంగా విద్య సంస్థలకు ఈ ఐ ఎస్ ఓ ధ్రువీకరణ పత్రం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ తమ కలశాలకు 2008 నుంచి కూడా ఈ ఐ ఎస్ ఓ సర్టిఫికెషేన్ ఉందని మొదట ఐ ఎస్ ఓ 9001:2008 తరువాత 9001:2015 సర్టిఫికెట్స్ పొందమని, కానీ తమ అధ్యాపకులకు వాటి పై అవగాహన కొరకై ఈ అవగహన కార్యక్రమాన్ని నిర్వహిచినట్లు, అధ్యాపకులు ఈ సర్టిఫికేషన్ మరియు ఆడిటింగ్ పై అవగహన పెంచుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనకు చేయూత నివ్వండి: డాక్టర్:రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: నేర్చుకునే సామర్థ్యం, ఏకాగ్రత, మేలైన ఆరోగ్యముతోనే సాధ్యమని, అందుకు నులిపురుగుల నిర్మూలనకు పిల్లలు సహకరించాలని డాక్టర్ రమేష్ రెడ్డి పిల్లలకు పిలుపు నిచ్చారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం, మధ్యాహ్నం పిల్లలతో చేతుల సుభ్రత పై సాధన చేయించి,భోజనం చేసిన పిదప మాత్ర వేసుకునే కార్యక్రమానికి డాక్టర్ రమేష్ రెడ్డి తలుపుల,కొటపల్లి స్కూల్స్ లో ప్రారబోత్స వం చేశారు. అంగన్వాడీలు పాతశాలలో కళాశాలల్లోని 1- 19, సంవత్సరాల వయసు గల పిల్లలకు డివారింగ్ మాత్రలు ఇచ్చారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు ఆదిలక్ష్మి, కృష్ణయ్య, ఏఎన్ఎం భార్గవి, నాగవేణి, సి.హెచ్.ఓ /ఎంఎల్ హెచ్పి కుమ్ముదా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగుల మందులు పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మండలంలో ఒకటి నుంచి 19 సంవత్స రాలలో పిల్లలకు 8573 మంది పిల్లలకు గాను 8,183 మందికి నులిపురుగుల మందులు పంపిణీ చేసినట్టు అన్నమయ్య జిల్లా జిల్లా వైద్యాధికారి కొండయ్య అన్నారు. మండలం లోని ఆదర్శ పాఠశాలలో గురువారం నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆదర్శ పాఠశాలలో గురువారం పిల్లలకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఇప్పటి వరకు 8.573 మంది గాను 8183 మందికి నూలు పురుగుల మందులు పిల్లలకు మా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన విద్యార్థులకు ఈనెల 17 తేదీన మఫ్ ఆఫ్ లో భాగంగా మిగిలిన పిల్లలకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయ్ కుమార్, డాక్టర్ వినోద్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: తంబళ్ళపల్లి మండలం బెలురెడ్డిగారి పల్లిగారి పల్లి పంచాయతీ గురువారం వైయస్ఆర్‌టీఫ్ జి ల్లా కార్యదర్శి పి.జీవి ప్రసాద్, గోపాలకృష్ణ, ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, నాగసుబ్బ రాయుడు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని లక్ష్యంతో జీవి. ప్రసాద్ విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేయడం అభినందనీయమన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు ప్రసాద్, ఈ సంవత్సరం విద్యార్థులకు వేల మందికి మదనపల్లి, తంబాలపల్లి మండలాల్లో ప్రతి సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్లు, విద్యా సామాగ్రి అంద చేయడం ఇలాంటి గొప్ప మనసున్న వ్యక్తి కొందరే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మదనమోహన్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ విశ్రాంతి ఉద్యోగి హరింద్రనాద్ శర్మ, పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం లోని వగళ్ల, కె.వి పల్లి మండలం, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రావణి మరియు బోధన సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సమక్షంలో పాఠశాలలో చదువుతున్న టువంటి 280 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మాత్రలు మింగిం చడం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రావణి మాట్లాడుతూ చిన్నారులలో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మ జీవులు (పరాన్న జీవులు)నులి పురుగులు, ఇవి నిత్యం పిల్లలు తీసుకునే ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయన్నారు. పిల్లలకు ఆరోగ్యం గురించి తెలియజేస్తూ హ్యాండ్ వాషింగ్, పర్సనల్ హైజిన్, ఎన్విరాన్మెంటల్ హైజిన్ , పిల్లలకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి , మరుగుదొడ్ల వాడకం గురించి పిల్లలకు అవగాహన కల్పించారు.

నులి పురుగులను నులిమేద్దాం :డాక్టర్ సృజన

విశాలాంధ్ర- నందలూరు :: జాతీయ నులిపురు గుల దినోత్సవం సందర్భంగా గురువారం ఆల్బండాజోల్ మాత్రల పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని నందలూరు, రాజంపేట మండలాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన తెలిపారు. ఆమె మాట్లాడుతూ జాతీయ పులిపురుగుల దినోత్సవం కొరకు నందలూరు నందు 59 పాఠశాలలు, నాలుగు జూనియర్ కళాశాలలు, 57 అంగన్వాడి కేంద్రాలలో మరియు 0-2 సంవత్సరాలు ఉన్న పిల్లలు, మరియు స్కూల్ డ్రాపౌట్స్ మొత్తం కలిసి టార్గెట్ 10130 మంది, రాజంపేట మండలంలోని అకేపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 105 స్కూల్స్ మరియు 95 అంగన్వాడి సెంటర్లు రెండు కళాశాలలు ఎంపికైనట్లు మరియు రెండు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు మొత్తం సంఖ్య 14600 ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ అశ్విని చంద్ర, ఎం పి హెచ్ ఈ ఓ రాజు, ఎం ల్ హెచ్ పి లు ఆరిఫ్ బాబు, వినోద్, పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతిరోజు బడికి పంపించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చెప్పిన హోంవర్క్ ఇతర విషయాలు తల్లిదండ్రులు పర్యవేక్షణ చేసి పిల్లలు చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రు లపై ఉందన్నారు. ప్రతి క్లాస్ లో డిజిటల్ తరగతులు జరుగుతున్నాయని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీనివాసులు, నిత్యపూజ అయ్యా, శ్రీకళ, సుజాతమ్మ , విజయ, విజయ కుమారి, భారతి, అరుణ్ కుమారి, ప్రసాద్, సుధీర్ కుమార్, సోమశేఖర్ నాయక్, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి కోసం మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -మదనపల్లి : ఓ మైనర్ యువతి ప్రియుడి కోసం ప్రాణాల మీదకు తెచ్చు కుంది. ప్రియుడి నుంచి విడదీస్తున్నారని భావించి విషం తాగి ఆత్మహత్యా యత్నానికి ఒడిగట్టి ప్రాణపాయ స్థితికి చేరుకుని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో వెలుగు చూసిన ఘటనకు సంబంధించి వివరాలు.. మదనపల్లి బీకే పల్లి కాలనీలో ఉంటున్న 16ఏళ్ల యువతి బెంగళూరు రోడ్డులోని నక్కలదిన్నెతండాకు చెందిన శ్రీనివాసులు నాయక్(26)ను ఏడాదిగా ప్రేమిస్తోంది. 3 నెలల క్రితం సీక్రెట్‌గా పెళ్లి చేసుకు న్నట్లు సమాచారం. విషయం యువతి తల్లికి తెలియడంతో ఆమె కూతురిని కట్టడి చేసింది. వాల్మీకి పురంలో ఉంటున్న తన ప్రియుడు శ్రీనివాసులు నాయక్ దగ్గరకు తనను వెళ్ళ నీయడం లేదంటూ బుధవారం 2 టౌన్ పోలీసులను ఆశ్రయించింది. ఆ యువతి మైనర్ కావడంతో పోలీసులు ఐసీడీఎస్‌కు అప్పగించి వారి ద్వారా యువతిని తిరుపతి హెూం లో చేర్పించి ఉన్నత చదువులు చదివేందుకు తల్లిదండ్రులతో మాట్లాడారు. గురువారం పోలీస్ స్టేషన్‌కు వారిని రమ్మని ఆదేశించారు. దీంతో ఆ బాలిక తనకు అందరూ ఏదో ఆపద తలపెడుతున్నారని ముందుగానే పసిగట్టి ఇంటి నుండి పారిపోయే ప్రయత్నం చేస్తుండడం తో ఆ బాలిక తల్లి, అవ్వ కలిసి తాళ్లతో బంధించి రాత్రంతా జాగారం చేసినట్లు సమాచా రం. గురువారం వేకువజామునే తల్లికి తెలియకుండా ప్రియుడు శ్రీనివాసులు ఉన్నచోటికి వెళ్లేందుకు ఫోన్ చేయడంతో అతను వాల్మీకిపురంలో ఉన్నానని చెప్పడంతో అక్కడికి వెళుతూ ఆలోచించింది. అక్కడ కూడా పోలీసులు పంచాయితీ పెట్టి తనను ఎక్కడ విడదీస్తారో అని భయపడి చిన్న మనసు చేసుకుని విషం తాగి మదనపల్లిలో బస్సు ఎక్కింది. వాయల్పా డు బస్టాండులో బస్సు దిగుతూ యువతి పడిపోగా అక్కడ పోలీసులు గమనించి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేయగా రుయాకు వెళ్లారు. ప్రస్తుతం ఆ యువతి ప్రాణపయ్య స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మదనపల్లి, వాల్మీకిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాలనకు వందశాతం మార్కులు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ పాలనకు ప్రజలు వందశాతం మార్కులు వేస్తున్నారని వైఎస్ఆర్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి రూరల్ మండలంలోని చెన్నముక్కపల్లె 1 సచివాలయ పరిధిలో జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, పోలు సుబ్బారెడ్డి,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, సర్పంచ్ మమత,ఎంపిటిసిలు ప్రభాకర్ రెడ్డి,రామచంద్రా రెడ్డి లతో కలసి గడప గడప కు మన ప్రభుత్వంలో భాగంగా ఇల్లు ఇల్లు తిరిగి పథకాల అమలును శ్రీకాంత్ రెడ్డి వివ రించారు. రాజుల కాలనీ, కొలిమి మిట్ట, వినాయక వీధి, పూలతోట హరిజన వాడ లలో గడప గడపను సందర్శిస్తూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి లతో స్వర్ణయుగంగా జగన్ పాలన సాగుతోందన్నారు. గడప గడప లో శ్రీకాంత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతాలు లభించగా, ప్రజలు నీరాజనాలు పట్టారు. ఈకార్యక్రమంలో మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, ఉప సర్పంచ్ కాలేష, మురికినాటి వెంకట రామిరెడ్డి, బిసి సెల్ విజయ భాస్కర్ ,తిరుపాల్ నాయుడు, జాఫర్ అలీ ఖాన్, వెంకట రామిరెడ్డి, హరినాథ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న జిల్లాస్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ వైయస్సార్ కడప జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి గ్రాండ్ మాస్టర్ ఎం.నాగూర్, మాస్టర్ రవి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కేంద్రం చిట్వేల్ రోడ్డు లోని శ్రీనివాస సినిమా థియేటర్ వద్ద ఎస్ వి కే స్పోర్ట్స్ క్లబ్ లో ఈనెల 20 ఆగస్టు 2023న ఆదివారం 39వ సీనియర్ క్యొరుగి, మరియు పూమ్స్ అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలకు సంబంధించి ఉమ్మడి కడప జిల్లా స్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు జరుగుతాయని ఆర్గనైజర్ ఎస్ వి కె స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ కృష్ణవేణి, పి శివాజీ గురువారం పాత్రికేయులకు తెలిపారు.ఈ పోటీల లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానాలలో నిలిచిన సీనియర్ క్రీడాకారులు ఈనెల 26, 27 ఆగస్టు 2023న శనివారం, ఆదివారం రెండు రోజులపాటు కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన ఉమ్మడి కడప జిల్లా తైక్వాండో క్రీడాకారులు ఈ నెల 20వ తేదీన ఆదివారం ఉదయం 8:30 గంటలకు రైల్వేకోడూరు లోని ఎస్వీకే స్పోర్ట్స్ క్లబ్ కు చేరుకోవాలన్నారు.పూర్తి వివరాలకోసం మొబైల్ నెంబర్లను 8184885078, 9515227661లను సంప్రదించాలని కోరారు.

సచివాలయానికి పరికరాల వితరణ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలోని సచివాలయం-2 కు సుమారు 40 వేల రూపాయలు విలువచేసే బల్లలు, కుర్చీలు, బయోమెట్రిక్ డివైసిలు వైసిపి యువ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా పీలేరు మాజీ శాసనసభ్యులు వైసిపి నాయకులు జీవి శ్రీనాథ్ రెడ్డి, వైసిపి యూత్ నాయకులు రాకేష్ రెడ్డిల ఆధ్వర్యంలో సచివాలయానికి ఈ పరికరాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడుతూ తమ అధినాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలు వెచ్చించి అర్హులైన లబ్ధిదా రులకు సంక్షేమ ఫలాలు అందివ్వడం జరుగుతున్నదని తెలిపారు. పీలేరు పట్టణంలో వైసిపి పార్టీని బలోపేతం చేస్తున్న గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో శ్రీకారం చుట్టిన మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి ఆయన తనయుడు రాకేష్ రెడ్డి సమక్షంలో సచివాలయానికి తను చేయుత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా వైసిపి యువ నాయకులు పిఆర్‌ఓ ఉదయ్ కుమార్,ఆనంద్, నాగభూషణం,కృష్ణారెడ్డి, షాజహాన్, షాకీర్, షబ్బీర్,మునీర్,కరీం, సచివా లయ కార్యదర్శి పద్మనాభం, సిబ్బంది, వాలంటీర్ సాయి పాల్గొన్నారు.

పోలీసులపై టీడీపీ గూండాల దాడులు అమానుషం

విశాలాంధ్ర -పీలేరు: ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా అంగళ్ళు, చిత్తూరు జిల్లా పుంగనూరులలో బందోబస్తు విధుల నిర్వహణలో ఉన్న పోలీసులపై టీడీపీ గూండాలు దాడులకు పాల్పడం అమానుషమని వైసీపీ నాయకులు ఖండించారు. ముదివేడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కేశవ టీడీపీ గూండాల దాడిలో గాయపడి స్వస్థలమైన వాల్మీకిపురం మండలం శివపురంలో విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఈ క్రమంలో వాల్మీకిపురం వైసీపీ నాయకులు గురువారం శివపురంలోని కానిస్టేబుల్ కేశవ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ కేశవ ఆరోగ్య పరిస్థితిని విచారించి, దాడి ఘటనను ఖండించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న పోలీసులపైనే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తన పార్టీ శ్రేణులను దాడులకు ఉసిగొల్పడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన నేత ఇలాంటి దురాగతాలకు ఊతమివ్వడం ఆయన నీచమైన, దిగజారుడు బుద్ధులకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, ఆర్బీకే చైర్మన్ నీళ్ల భాస్కర్, నాయకులు మదన్మోహన్ రెడ్డి ,రవి, రెడ్డప్ప రెడ్డి , సాధిక్, షాహిద్, రమణ, ఆషర్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల కృత్రిమ గర్భధారణతో అధిక ఉత్పత్తి

విశాలాంధ్ర-గాలివీడు: కృత్రిమ గర్భధారణతో పశువుల్లో అధిక ఉత్పత్తి సాధించవచ్చని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మాధవరెడ్డి, ఉపసంచాలకులు డా.రమేష్,జిల్లా పశు వైద్యాధికారి గుణశేఖర్ పిళ్ళై పేర్కొన్నారు.గురువారం గాలివీడు మండలం అరవీడు గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగదుడల ప్రదర్శన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.అనంతరం లేగదుడల పోషణ శాస్త్రీయ యాజమా న్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న లేగ దూడల యజమానులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గాలివీడు మాజీ ఉప మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, రాయచోటి సహాయ సంచాలకులు డాక్టర్ శివారెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ భాస్కర్,నూలివీడు పశువైద్యాధికారి డాక్టర్ ప్రసాద్,పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా 'నా భూమి నా దేశం'

విశాలాంధ్ర- రామాపురం : ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నా దేశం అన్న నినాదంతోగురువారం ఎంపీడీవో హైదరవల్లి ఏపీవో సురేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కసిరెడ్డి గారి పల్లి గోపగుడిపల్లి పంచాయతీలలో నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అనే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వీరులకు శిలాఫలకం అంకితం చేయడంహాజరైన వారితో పంచ ప్రాణ ప్రతిష్ట చేయడం చెట్లు నాటడం వీరులకు వందన సమర్పణ జండా వందనం తదితర అంశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీకాంత్ రెడ్డి టీఏ బాబు ఫీల్డ్ అసిస్టెంట్లు నాయకులు రఘురామయ్య రేకం నారాయణ ఉప సర్పంచ్ శివయ్య బంకు సుబ్బయ్య సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొటెక్షన్ వాల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గం ఓబులవారిపల్లి మండలంలోని వైకోట గ్రామానికి 500 మీటర్లు మేర కోటి అరవై లక్షల రూపాయలు వ్యయంతో నూతన ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం కొరకు గురువారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు. భారీ వరదల సమయంలో వైకోట చెరువు పూర్తిగా నిండి చెరువు అలుగు ద్వారా వచ్చే నీరు వైకోట గ్రామంలోకి ఇండ్లలోకి వచ్చి స్థానికులను దశాబ్దాలుగా ఇబ్బందులకు గురిచేసేదన్నారు.ఎమ్మెల్యే కృషి తో దశాబ్దాల కోరిక నేటికీ నెరవేరిందని వైకోట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రొటెక్షన్ వాల్ పూర్తి అయితే వర్షాకాలంలో ఇబ్బందులు ఉండవని స్థానిక వైకోట ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, రైల్వే కోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంచాయితీరాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, తాహశీల్దార్ పుల్లారెడ్డి, ఎంపిడిఓ విజయరావు, వైకోట సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, ఎంపిటిసి సుబ్రమణ్యం, జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ సుంకేసుల రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పరిశీలన పక్కాగా జరగాలి: ఆర్డీఓ

విశాలాంధ్ర-గాలివీడు:ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పక్కాగా జరిపి పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించాలని ఆర్డీఓ రంగస్వామి సిబ్బందిని ఆదేశించారు.గురువారం గాలివీడులో పర్యటించిన ఆయన ఓటర్ జాబితా రూప కల్పనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బిఎల్వోలు,రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ మేరకు ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పక్కాగా నిర్వహించి ఓటర్ జాబితా సిద్ధం చేయాలన్నారు.ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి జాబితా ప్రకారం అన్నీ సక్రమంగానే ఉన్నాయా, చనిపోయిన వారి పేర్లు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను పరిశీలించాలని సూచించారు. ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ లో స్వీకరించిన ఫారం-6, 7, 8 కింద వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువత మీద ఓటు నమోదుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు జాబితాలోకి రాకుండా చూసుకోవడంతో పాటు సుమోటోగా డిలీట్ చేయకుండా ఫారం 7 నోటీస్ ఇచ్చి డిలీట్ చేయాలన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షలో తాసిల్దార్ దైవాదీనం, డిప్యూటీ తహసీల్ధార్ తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంతో ఆపద నుండి రక్షించిన ట్రాఫిక్ ఏఎస్ఐ కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు జాఫర్ వలి

విశాలాంధ్ర-కడప : గురువారం ఉదయం ప్రొద్దుటూరు పట్టణంలో ఫిట్స్ వచ్చి అస్వస్థతకు గురైన వృద్ధుడు గోల్కొండ జాఫర్ వలి (53) గా పోలీసులు గుర్తించారు. బాధితుడు పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డులో నివాసం ఉంటున్నాడు. తాను అస్వస్థతకు గురై రోడ్డుపై ఉన్న వర్షపు నీటిలో అపస్మారక స్థితిలో ఉన్నపుడు అతి సమీపంలో తెగి పడ్డ విద్యుత్ తీగలను మానవత్వంతో స్పందించి తొలగించి తన ప్రాణాలను కాపాడిన ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ సుబ్బన్నకు జాఫర్ వలి ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ శాఖ కు తన కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని జాఫర్ వలి కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ల లిస్టు ప్రక్రియ పరిశీలన

విశాలాంధ్ర- రామాపురం :మండలంలోని సరస్వతి పల్లి గ్రామంలోనీ ఉదు మువారి పల్లి నాయనవారి పల్లి గ్రామాల్లో గురువారం ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా పక్రియను ఐ టి డి పి ఆ గ్రామ ఇంచార్జ్ చెన్నూర్ బాబు నాగభూషణ్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 974 ఉన్నాయని. వాటిలో మృతి చెందిన వారు వివాహమై ఇతర పట్టణాలకు వెళ్లిన వారిని గుర్తించి వారిని ఓటర్ జాబితాలో నుంచి తొలగించాలని కొత్తవాడిని జాబితాలో చేసుకోవాలని వారు బి ఎల్ వో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి నాయకులు. బిఎల్వోలు. ఓటర్లు. పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమిషనర్



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విసిట్ లో భాగంగా కడప నగర అభివృద్ధిలో జరుగుతున్న అంబేద్కర్ సర్కిల్ టు వై జంక్షన్ గోకుల్, లాడ్జ్ రోడ్డు, దేవుని కడప రోడ్డు, జరుగుతున్నటువంటి రోడ్డు వైండింగ్ పనులను ఇంజనీరింగ్ విభాగ అధికారులు , టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు మరియు ఆర్ అండ్ బి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ జరిగినటువంటి ఇంక్రోచ్మెంట్ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు అక్కడ జరుగుతున్నటువంటి డ్రైనేజ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్ఎంపీ శాఖ అధికారులకు ఆదేశించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ వరకు ఏర్పాటు చేస్తున్నటువంటి డ్రైనేజీ పనులను వేగవంతం చేయించి వాటికి కేటాయించిన సమయానికి పూర్తి చేయు విధముగా చర్యలు తీసుకోవాలని నాణ్యత లోపాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ కూడలి వద్ద వర్షపు నీరుని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉదయం కురిసినటువంటి వర్షపు వలన ఎక్కడైనా నీ నిలువ ఉండినచోవాటిని తొలగించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గోకులాడ్జ్ రోడ్డు పర్సనల్ లో భాగంగా పాలం పాపాయి స్ట్రీట్ నుండి కృష్ణ సర్కిల్ వరకు రోడ్డు మరియు డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు కృష్ణ సర్కిల్ జంక్షన్ నందు చేయుచున్నటువంటి పనులను ప్రారంభించవలసిందిగా ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశించారు. దేవుని కడప రోడ్డు నందు జరుగుతున్న పనులలో భాగంగా డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని మరింత ఎక్కువ శాతంగా కూలీలను అమర్చుకొని పనులను పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు మాచుపల్లి బస్టాండు వద్ద జంక్షన్ ఏర్పాటు చేయుటకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా అదేవిధంగా డ్రైన్ నిర్మాణ పనులను కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. మాసాపేట సర్కిల్ నుండి దేవుని కడప చెరువు వరకు జంక్షన్ మరియు డ్రైనేజీ పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశించారు.

మురుగు కాలువల నిర్మాణంపై దృష్టి పెట్టండి

కమిషనర్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపాల్టీ పరిధిలోని మురికి కాల్వల నిర్మాణం సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే కాల్వలు నిండి ప్రొద్దుటూరు పట్టణం అంతా జలమయం అవుతుందని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం సుబ్బరాయుడు మాట్లాడుతూ మురికి కాలువలు దుర్భంధంగా ఉన్నాయని దానివల్ల దోమలు వ్యాపిస్తున్నాయని, ఈ మున్సిపల్ నూతన కౌన్సిల్ మొదలైనప్పటి నుండి వార్డుల్లో కాల్వ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ల పనులను ఏ ఇంజనీరింగ్ అధికారుల వారు పర్యవేక్షణ చేస్తున్నారో లేక లేదో అర్థం కావడం లేదన్నారు. దీని మూలంగా మున్సిపాల్టీ ఖర్చు చేసిన నిధులన్ని గంగలో వేసినట్లు అయ్యిందని సీపీఐ పార్టీ ఆరోపిస్తుందని అన్నారు. దయచేసి మీరు పర్యవేక్షించి నాసిరకంగాను గతంలో ఉన్న విస్తీర్ణం తగ్గించి నిర్మాణాలు చేసిన కాల్వలపై, కాంట్రాక్టర్లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ నిధులు కాపాడాలని డిమాండ్‌చేశారు. అలాగే గాంధీరోడ్డు మౌలానా ఆజాద్ వీధి-1 ఎదుట పైప్‌లైన్‌ను తవ్వినచోట ప్రజలు ఆ గోతుల్లో పడకుండా జాగ్రత్తలు పాటించని అధికారుల మూలంగా నేడు ఉదయం సుమారు 6:45నిమిషాలకు ఓ వృద్ధుడు ఆ గోతిలో పడటం, అక్కడే తెగిన విద్యుత్ తీగల మూలంగా ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్న వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు ప్రమీళ, సుజాత, రామలత తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ అధికారికి సీపీఐ వినతి: సీపీఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు డివిజనల్ ఎలక్ట్రికల్ అధికారికి వినతిపత్రం అందచేశారు. పట్టణంలోని స్థానిక గాంధీరోడ్డులోని మౌలానాఆజాద్ వీధిలోలోని యాక్సిక్ బ్యాంక్ ఎదుట విద్యుత్ తీగలు తెగి క్రిందనే ఉన్న నీటిలో పడటంతో గురువారం ఉదయం ఓ వృద్ధునికి ప్రాణాపాయం ఏర్పడిందని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ప్రజలకు అపాయాలు ఎదురౌతున్నాయన్నారు. తక్షణం విచారించి చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో డిమాండ్‌చేశారు.

నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

డిప్యూటీ డిఎంహెచ్ఓ మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు:నులిపురుగుల నివారణతోనే విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన మండలంలోని గాలివీడు పిహెచ్ సి పరిధి,నూలువీడు పిహెచ్ సి పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శరీరంలో నులిపురుగులు, కొంకి పురుగులు,లద్దె పురుగులు, ఏలిక పాములు, ఉండడం వలన రక్తహీనత, పోషకాల లోపం,ఆకలి మందగించడం, నీరసం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం,వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని తెలిపారు.వీటిని నివారించడానికి ప్రతి ఒక్కరు ఆల్బెండైజ్ మాత్రలను వాడాలని సూచించారు.ఇవి వాడడం వల్ల రక్తహీనతను నివారించడంతోపాటు పోషకాల గ్రహీతను మెరుగుపరుస్తుందని తద్వారా చదువుపై ఏకాగ్రత,నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాలివీడు,నూలువీడు పిహెచ్సి వైద్యులు స్రవంతి రెడ్డి, సూపర్వైజర్ దేవేంద్రారెడ్డి ఏఎన్ఎం కళావతి,ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ లో మహిళలపై దాడులు అమానుషం

వల్లూరు మాజీ సర్పంచ్ కిషోర్ కుమార్



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మణిపూర్ లో హింసను నిరసిస్తూ వల్లూరు మాజీ సర్పంచ్ కిషోర్ కుమార్ అధ్వర్యంలో కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి అఖిలపక్ష నాయకులు హాజరయ్యారు గురువారం ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ రాష్టంలో నెలల తరబడి దమనకాండ జరుగుతున్నా నియంత్రించలేకపోవడం చాలా దారుణం అన్నారు. మణిపూర్ సంఘటనలు చూసి మానవ జన్మ ఎందుకు అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, అస్తుల ధ్వంసం బాధకరమని మండిపడ్డారు.5వ తరగతి చదువుతున్న బాలికను కన్న తల్లి ఎదుటే అత్యాచారం చెయ్యడం మానవ జాతికే మాయని మచ్చని ఆవేదనకు గురియ్యారు. పేదల ఇళ్లు, అస్తులను అనేకం ధ్వంసం చేసి అర్థికంగా నష్టం కలిగించారన్నారు. అనేక సంస్కృతులు కలగలిసిన దేశంలో ఇలాంటి దారుణాలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. భిన్న జాతులు కలిగిన దేశంలో అమిత్ షా రాజ్యాంగం అమలవుతొందని ఆవేదన వ్యక్తం పరిచారు. ప్రపంచాన్ని శాసించే ప్రధాని ఒక చిన్న రాష్టంలో జరుగుతున్న ఇలాంటి దారుణాలను కట్టడి చెయ్యలేకపోయారన్నారు. ప్రపంచ దేశాలన్ని భారతదేశం అంటే అసృహించుకునే విధంగా ప్రస్తుత పాలన సాగుతొందని తెలిపారు.సిపిఎం సీనియర్ నాయకులు నారాయణరెడ్డి మాట్లాడుతూ విభజించు పాలించు అనే చందంగా హిందువులు మైనార్టీల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి కుట్ర పన్నిందన్నారు. గతంలో బిజెపి గుజరాత్ లోను ఇలాగే హింస రాజకీయాలకు పాల్పడి గెలుపొందిందని మండిపడ్డారు. ఇదే తరహా రాజకీయాలకు ఇప్పుడు మణిపూర్ రాజకీయాలను వాడుకుంటుందన్నారు. ఏపీలోని అధికార విపక్ష పార్టీలు బిజెపి అరాచకాలకు వంతపడటం మానుకోవాలన్నారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ మాట్లాడుతూ గిరిజనులు నివాసం ఉంటున్న అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకే ఈ మారణ హెూమం చేయబద్దారన్నారు. రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టి కేంద్రం హింస రాజకీయాలకు తెరలేపిందన్నారు. ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాలను నిలిపివేసి నెలల తరబడి దాడులు, హత్యలు, అత్యాచార్యలకు పాల్పడ్డారన్నారు. డబ్బులు ఇంజన్ సర్కారు ఉన్న మణిపూర్ లో ఈ అల్లరిలో నరికట్టడంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు.ఇంత జరిగినా 70 రోజులపాటు ప్రధాని మోడీ నోరు మెదగకపోవడం అమానుషం ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించిన దృశ్యాలు వైరల్ కావడంతో సుమోటోగా కేసు నమోదు చేసి తామే జోక్యం చేసుకోవాలా లేక ప్రభుత్వమే అదుపు చేస్తుందా అంటూ హెచ్చరించిన తరువాతే ప్రధాని నోరు తెరిచారన్నారు. పార్లమెంటులో చర్చకు హాజరుకాకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏపీలోని అధికార ప్రతిపక్ష పార్టీలు సైతం బిజెపికి వంత పడటం సిగ్గుచేటని విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం హాయంలో పేదలను చిన్నచూపు చూస్తోందన్నారు. పేదలను, మైనార్టీలను అణచివేస్తూ అగ్రవర్ణాలకు వత్తాసు పలుకుతుంది, రాను ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలి లేనిపక్షంలో దేశం మొత్తాన్ని మరో మణిపూర్‌లా మార్చడం ఖాయమని మండిపడ్డారు.

సైకిల్ యాత్ర చేస్తున్న పురోహితునికి పీలేరు పోలీస్ బ్రదర్స్ చేయూత

విశాలాంధ్ర-పీలేరు: సమాజ సేవ కోసం భక్తి భావంతో ప్రతి ఒక్కరు ఆలయాలను సందర్శించి తమ దైవభక్తిని చాటుకునేందుకు పుణ్యక్షేత్రాలను తన సైకిల్ యాత్ర చేస్తున్న పురోహితునికి పీలేరు పోలీస్ బ్రదర్స్ చేయుత ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీశైలంలోని ఆత్మకూరు నుండి శ్రీ కోయిలూర్ వందరీపురం వరకు సైకిల్ యాత్ర చేస్తున్న శ్రీశైలం ఆత్మకూరుకు చెందిన అశోక్ కుమార్ పురోహితులు రోజుకు 150 కిలోమీటర్ల చొప్పున సైకిల్ తొక్కుతూ 650 కిలోమీటర్లు తమ గమ్యస్థానాన్ని చేరెందుకు సన్నాహం చేపట్టారు ఈ నేపథ్యంలో పీలేరు పట్టణంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ బ్రదర్స్ వారి కంట పడ్డారు. పోలీస్ సోదరులు విశ్వనాథ్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేస్తున్న అశోక్ కుమార్ గాంధీ సర్కిల్ వద్ద చేరుకోగా అక్కడ విధుల్లో ఉన్న పీలేరు పోలీస్ బ్రదర్స్ ఆ పురోహితునికి అల్పాహారం, బిస్కెట్లు,శీతల పానీయాలు సహకారం అందించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో మంచి చెడులు మార్గాలు ఉంటాయని మంచి మార్గాన్ని సుఖమనం చేసేందుకు ప్రతి ఒక్కరు ఆలయాలను దర్శించి భక్తిని చాటుకునేందుకే ఈ యొక్క పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రం ఆలయాలను సందర్శించడం కోసం సైకల్ యాత్ర చేపట్టానని పేర్కొన్నారు.ఈ తరుణంలో పీలేరు పోలీస్ బ్రదర్స్ అతనిని అభినందించి నేటి తరంలో యువత తోపాటు ప్రతి ఒక్కరూ దైవభక్తిని చాటుతూ ఆధ్యాత్మిక మైనటువంటి జీవితాన్ని పొందాలని పేర్కోవడం జరిగింది.

ఘనంగా యుటీఎఫ్ 50 వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: యుటీఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) 50 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పీలేరు డివిజన్ నందు నాయకులు పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సదాశివరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల పాఠశాలలు మరియు సామాజిక న్యాయం కోసం పాటుపడేటటువంటి సంఘం యూత్ అని ఈ సంఘం గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలు చేయడమే కాకుండా ఉపాధ్యాయులకు ఎన్నో సౌకర్యాలను కల్పించడం జరిగిందని సామాజికంగా జరిగేటటువంటి కార్యక్రమాల్లో కూడా మన సంఘం పాల్గొని సామాజిక స్పృహ కలిగిన సంఘం గా ఉంటుందని తెలియజేశారు పాలకులు ఎన్ని ఇబ్బందులు కల్పించిన ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎనలేని సేవలందించి రాష్టంలో ఉపాధ్యాయ సంఘాలలో నేటిగా ఉందని మరో నాయకులు రాధాకృష్ణ గారు అన్నారు సంఘం కార్యకలాపాలలో నాయకత్వం చురుకుగా పాల్గొని సమాజాన్ని చైతన్యవంతం చేయాలని సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపించాలని అన్నమయ్య జిల్లా నాయకులు శివారెడ్డి అక్రమ భాష అన్నారు ఈ కార్యక్రమంలో పీలేరు కె.వి పల్లి రొంపిచర్ల పులిచర్ల ఎర్రవారిపాలెం చిన్నగొట్టిగల్లు నాయకులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ తో ఆరోగ్యం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:నులిపురుగుల నివారణతోనే పిల్లల ఆరోగ్యమని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహ రెడ్డి తెలిపారు. గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వలన విద్యార్థులలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులలో రక్తహీనతను నియంత్రించడానికి, వ్యాధి నిరోధకతను మెరుగుపరచడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఇందుకోసం పాఠశాలలోని 564 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణకు గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, ఆహారాన్ని ఎప్పుడు కప్పి శుభ్రంగా ఉంచడం, శుభ్రమైన నీటిని తాగడం, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా ఉండడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఏదైనా తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటి జాగ్రత్తలను విద్యార్థులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఆశావర్కర్ లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్ మనాక్ కు నామినేషన్లు దాఖలు చేయండి

జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి



విశాలాంధ్ర-పీలేరు: అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం ఆదేశాల మేరకు పీలేరు పట్టణం, అయ్యప్పరెడ్డి కాలనీ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్స్పైర్ మనాక్ మరియు సైన్స్ లాబ్ ల పనితీరు మెరుగు పరచుట పై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖాధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అన్వేషణాత్మకమైన ఆలోచనలను ప్రతి ఉపాధ్యాయుడు ప్రోత్సహించాలని అన్నారు. నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారంగా విద్యార్థి ఆలోచన నుండి పుట్టుకొచ్చిన ప్రాజెక్టులను ఇన్స్పైర్ మనాక్ కు నామినేట్ చేయాలని సూచించారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు అన్ని తప్పనిసరిగా ప్రాజెక్టులను నామినేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు నామినేషన్లు, ఉన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు ఆగస్టు 31వ తేదీ లోపు ఆన్లైన్లో సమర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలోనూ ప్రాజెక్టు కాంపిటేషన్ నిర్వహించి మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి సబ్మిట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ సైన్స్ ల్యాబ్ లను సమస్తవంతంగా నిర్వహించే బాధ్యత సైన్సు ఉపాధ్యాయులదేనని ఆయన సూచించారు. తరగతి గదిలో, ప్రయోగశాలలో ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యార్థులలో సైన్స్ దృక్పథాన్ని పెంపొందించాలని కోరారు. కాంప్లెక్స్ మీటింగుల లో కూడా సైన్స్ ప్రయోగాలు నిర్వహించి తద్వారా ఉపాధ్యాయులందరిలో ప్రయోగ నిర్వహణ మెలకువలను పెంపొందింపజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి -2 పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులను వ్యవస్థాపకులుగా మార్చే శక్తి సామర్థ్యాలు సైన్స్ ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నాయని అన్నారు. కాబట్టి భారత శాస్త్ర సాంకేతిక మండలి మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనాక అవార్డుల కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనేటట్లు చూడాలన్నారు.2019 20 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఇన్స్పైర్ మనాక అవార్డుల కార్యక్రమములో పీలేరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని దాని స్ఫూర్తితో తిరిగి ఆ స్థాయికి విద్యార్థులు చేరేటట్లు సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్స హించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పౌజియా బేగం, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా కన్వీనర్ రవీంద్రారెడ్డి రిసోర్స్ పర్సన్ లక్ష్మి నరసింహ శాస్త్రి, స్థానిక పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు విజయ కుమారి, జానంసుజాత, శ్రీకళ, సౌజన్య, వాల్మీకిపురం, పీలేరు, కలికిరి, కె.వి పల్లి, కలకడ మండలాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఉజ్వల భవిష్యత్తు

జిల్లా సామాజిక అటవీ శాఖ అధికారి నాగ మునీశ్వరి

విశాలాంధ్ర-పీలేరు: సంఘటిత వ్యవసాయాన్ని ప్రోత్సహించే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తున్నందున వాటికి ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నమయ్య జిల్లా సామాజిక అటవీ శాఖ అధికారిని నాగ మునీశ్వరి తెలిపారు. పీలేరులో గురువారం జరిగిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఏపీ మాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలోని పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఐదవ వార్షికోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు దానిలోని సంక్షోభాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు రైతుల్ని ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. సంఘాలుగా ఏర్పడ్డ రైతులకు ప్రభుత్వాలు అధునాతన పంటలు నవీన యాజమాన్య పద్ధతులు నేర్పడంతోపాటు పంటల నిల్వ విక్రయంలో సాంకేతిక సాయం అందిస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు పెద్ద ఎత్తున ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ ఉత్పత్తిదారుల సంఘాలకు తమ శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట కలెక్షన్ సెంటర్ కోల్డ్ స్టోరేజ్ ప్యాక్ హౌస్ చిల్లింగ్ సెంటర్ పాలి హౌస్ నర్సరీ తదితర సదుపాయాలు సబ్సిడీపై అందిస్తున్నాయన్నారు. రైతులు కేవలం 30 శాతం పెట్టుబడి పెట్టుకుంటే మిగిలిన మొత్తాన్ని ప్రోత్సాహకాల కింద ప్రభుత్వాలు అందజేస్తాయి అన్నారు. పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లి మాట్లాడుతూ పీలేరు ప్రాంతం పాడి రైతులు పొదుగు వ్యాపు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ శాఖ ద్వారా నాణ్యమైన దానా అందుబాటులో ఉందని గడ్డి కోసే యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నామని ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని ఆర్ బి కే లలో సంప్రదించాలన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు మాట్లాడుతూ పిఎంఈజీపి పథకం ద్వారా వ్యక్తిగతంగా సంఘాలకు ఎటువంటి పరిశ్రమల స్థాపకం కైనా 25 నుంచి 35% సబ్సిడీతో లక్ష నుంచి పది లక్షల వరకు ఎటువంటి షూరిటీ లేకుండా బ్యాంకు ద్వారా రుణం అందజేస్తామన్నారు. పట్టు పరిశ్రమ శాఖ ఏడి రామ్మోహన్ మాట్లాడుతూ తమ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ ఏడి రమణ రావు మాట్లాడుతూ ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు.

రాయచోటి లో కాంగ్రెస్ భారీ ర్యాలీ



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి కాంగ్రెస్ కమిటీ , రాయచోటి పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ లు కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ అల్లా బకాష్ సిఎల్పి ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోసాల దేవి, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ వలీ, పాస్టర్ నిరంజన్ ప్రభాల్ దేవదాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటన భారతదేశంలోని సమాజం సిగ్గుతో తలదించుకునేల చేసింది. ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. స్త్రీని దేవతగా పూజించే మన భారత దేశంలో భారతమాత ఒడిలో నలిపోతున్న అక్కాచెల్లెళ్ళు, కూతుర్లు, పిన్ని ,అమ్మలు ఎందరో ఉన్నారు. స్త్రీ మూర్తి కి జరిగే అన్యాయం 72 రోజుల తర్వాత కళ్ళు తెరిచిన ప్రధాని మోడి మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి. ఒక మహిళను నడిరోడ్డులో నగ్నంగా ఊరేగించడం అమానుషమైన చర్య. దుశ్చర్యలకు పాల్పడిన సైకో వెధవలను నడిరోడ్డులో ఉరి తీయాలి. మణిపూర్ ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా చూడాలి. మహిళలకు ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావాలి. అని అన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఎస్ శాంతయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా సెక్రెటరీ యహియా భాష, జిల్లా ఆర్టిఐ చైర్మన్ అమీర్, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, జె.సువార్త, సుమతి, అబ్రహం, ఉబేదుల్లా, వసీం ,జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్యం

- కేంద్ర నిధులను దిగమింగుతున్న జగన్
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి,అక్రమాలు అధికమయ్యాయని, గ్రామాలు ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. గురువారం రాయచోటి పట్టణంలోని యస్ఎన్ కాలనీలో పంచాయితీల నిధులు, సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం పార్లమెంట్ అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి అయక్షతన బీజేపీ మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశం ఆరంభంలోనే ప్రోటో కాల్ విషయంలో బీజేపీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఎందులో మేము మీకన్నా తక్కువ అని వాగ్విధానికి దిగారు. అంతలో బీజేపీ ఉన్నత స్థాయి నాయకులు కలుగజేసుకొని పరిస్థితిని సర్దుమనిగించారు. అనంతరం సభ సజావుగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి భముప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేస్తానని చెప్పిన సీఎం జగన్ ఒక్క మాట కూడా నిరూపించుకోలేదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే పడిన వెంటనే జగన్ ఆ నిధులను దొడ్డిదారిన తస్కరించుకొని సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలను ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేక సర్పంచులు నానా పాట్లు పడుతున్నారని, ఇలాగే వుంటే రాబోవు కాలంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార ప్రతాపం చూపించిన వైసీపీ కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి సమాధానం ఎదురైనా బుద్ధి రాలేదని ఆరోపించారు. ఈ రాష్ట్ర .ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం, అధాయాన్ని సృష్టించడం చేతకాదని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్షాలను ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీఎం సొంత జిల్లాలోనే భారీ వ్యతిరేకత ఏర్పడిందన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రజా ఖంటక పాలను నుండి రాష్ట్ర ప్రజలు విముక్తి పొందాలంటే బీజేపీ, జనసేన లను బలపరచాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ కల్యలయనికి చేరుకొని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాస యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ అరమాటి శుభ, పట్టణ అధ్యక్షులు నిర్మల్, నాయకులు శ్రీనివాస రాజు తదితర బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలు ఒక సైనికులుగా పని చేయాలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో నియోజకవర్గ పరిశీ లకులు కరణం రామ్మోహన్ రా, టిడిపి ఇన్చార్జ్ అమీర్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మరియు క్లస్టర్లు యూనిట్ ఇన్చార్జి లతో వార్డు ఇన్చార్జిలతో సమావేశం లో ముందుగా ఈ మధ్యనే సీనియర్ నాయకుడు కీర్తిశేషులు నజ్జ సాయి బాబా వారి మరణించినందుకు అందరూ లేచి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం పరిశీలకుడు రామ్మోహన్ రావు టిడిపి ఇన్చార్జ్ ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ ప్రతి నాయకుడు కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి బాబు రోజులలో రాబోవు రోజులలో ప్రజల మధ్యలో ఉండి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాలు గూర్చి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుంది మీ అందరికీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని అలాగే తెలుగు మహిళలను వెంటబెట్టుకొని ఇంటింటికి వెళుతూ ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా వివరించాలని మరి ముఖ్యంగా కొత్తగా ఎవరైనా ఓటరు నమోదు చేయించుకున్నారో లేదో చూచి దొంగ ఓట్లు ఉన్నాయా లేదా అని గుర్తిస్తూ తప్పకుండా ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతి నాయకుడు కార్యకర్త ముందుండాలి. మన చంద్రబాబు నాయుడు పాలలో అభివృద్ధి ఏ విధంగా ఉంది నేడు సైకో జగన్ పాలనలో అభివృద్ధి ఏ స్థాయికి చేరిందో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు మన రాష్ట్రం మన ప్రాంతం మన ఊరు బాగుపడాలంటే సీఎం గా చంద్రబాబు నాయుడిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడాలన్నారు. సైకో జగన్ రెడ్డి పాలనంత దోపిడీ దౌర్జన్యాలు అక్రమ కేసులతో పాలన సాగుతోందని అలాంటి రాక్షస పాలనకు అడ్డుకట్ట వేసే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శులు ఎస్ గోవర్ధన్ రెడ్డి బి హరి ప్రసాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండ రెడ్డి తెలుగు రైతు నాయకుడు జి లక్ష్మిరెడ్డి టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాలెంపల్లె సుబ్బా రెడ్డి నక్కల శివరాం అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు బుర్రి రెడ్డెయ్య యాదవ్ జిల్లా పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నెపాటి మల్లేష్ రాష్ట్ర నాయకులు సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి జియావుద్దీన్ వరప్రసాద్ యాటగిరి రాంప్రసాద్ నభికోట్ శ్రీనివాసులు నగర ఉపాధ్యక్షులు సయ్యద్ మహమ్మద్ కొండా సుబ్బయ్య క్లస్టర్ మొహిద్దీన్ మరియు వార్డు ఇన్చార్జిలు నటరాజ్ మేకల వెంకటేష్ యాదవ్ బండి జయ శేఖర్ దొరికినాటి రామాంజనేయులు భరత్ కుమార్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి షేక్ ఇమ్రాన్ నల్లబోయిన శ్రీనివాసులు కిరణ్ కుమార్ యాదవ్ ఆరిఫ్ ఆదిల్ కొమ్మలపాటి సురేష్ ఓబుల్ రెడ్డి పరదా పార్వతి తదితర నాయకులు ఉన్నారు.

12న పీఈటీ పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ల సమావేశం

విశాలాంధ్ర-సిద్దవటం : అన్నమయ్య జిల్లా రాయచోటిలోని వీరభద్రస్వామి గుడి సమీపం లో ఉన్న ఉర్దూ పాఠశాలలో ఈ నెల 12 వ తేదీ (శనివారం) ఉదయం 10 గంటలకు ఉమ్మడి కడప జిల్లాలోని (అన్నమయ్య, కడపజిల్లా లు) డ్రాయింగ్, క్రాఫ్, పి ఈటీ పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్ ల సమావేశం జరుగునని పిటిఐ అసోసియేషన్ (రి.నం.138/2017)రాష్ట్ర కోశాదికారి బద్వేల్ చిన్న వెంకటయ్య తెలిపారు. సిద్దవటం లో గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హాజి మలంగ్ హాజరుకానున్నారు. పిటిఐ ల వేతనాల పెంపు, పనివేలలు, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ గా పేరు మార్పు, మరికొన్ని సమస్యలపై చర్చిస్తారని చెప్పారు.

జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ నిండు నూరేళ్ల సావాసం

ఆగస్ట్ 14 నుంచి సోమవారం-శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్ తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్ని అందిస్తూ అలరిస్తోంది. వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో ఆసక్తికరమైన కథతో సాగే సీరియల్తో మీ ముందుకు రానుంది. ఓ సైనికుడి జీవితంలో ఊహించని మలుపులతో సాగే కథ నిండు నూరేళ్ల సావాసం', సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో! ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ సాగే కథ 'నిండు నూరెళ్ల సావాసం'. అతని భార్య అరుంధతి (పల్లవి గౌడ) మరణం తరువాత మేజర్ అమర్ ఒంటరివాడైపోతాడు. పిల్లలతో సహా కొడైకెనాల్ నుండి సికింద్రాబాదుకు చేరిన అమర్, స్నేహితురాలు మనోహరి (మహేశ్వరి) సాయంతో పిల్లల్ని చూసుకుంటాడు. కానీ అరుంధతి మాత్రం తన పిల్లల్ని చూసుకోవడానికి సరైన వ్యక్తి మనోహరి కాదని నమ్ముతుంది. అందుకే ఆత్మగా ఆ ఇంట్లోనే ఉంటూ పిల్లల్ని కనిపెట్టుకుంటుంది. అమర్ జీవితంలోకి ఊహించని విధంగా వచ్చి చేరుతుంది ఆర్జె భాగమతి (నిసర్గ గౌడ). తన పిల్లలను చూసుకోవడానికి భాగమతే సరైన వ్యక్తి అని అరుధంతి ఎందుకు నమ్ముతుంది? భాగమతి పిల్లలకి ఎలా దగ్గరవుతుంది? భర్త పిల్లలకు కనిపించని అరుంధతి ఆత్మ భాగమతికి మాత్రమే ఎందుకు కనిపిస్తుందో తెలియాలంటే నిండు నూరేళ్ల సావాసం సీరియల్ని ప్రతిరోజు తప్పకుండా చూడాల్సిందే. అద్భుతమైన తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కుతున్న 'నిండు నూరెళ్ల సావాసం' తప్పకుండా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. తల్లిదండ్రులు లేదా భాగస్వామిని కోల్పోవడం వల్ల ఎదుర్కొనే బాధ, బాధ్యతలు, అవధుల్లేని తల్లిప్రేమ... వంటి భావోద్వేగ అంశాలతో అల్లుకున్న ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది. జీ తెలుగు సూపర్హిట్ సీరియల్ పసుపు కుంకుమ' తో ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి పల్లవి గౌడ. చిన్న గ్యాప్ తరువాత ఈ సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించబోతున్న పల్లవి మాట్లాడుతూ, ' జీ తెలుగులో 'నిండు నూరెళ్ల సావాసం' అనే కొత్త సీరియల్ ద్వారా మరోసారి మీ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. అంతేకాదు, ఇందులో నా పాత్ర ఇంతకముందు నేను పోషించిన పాత్రలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నిజానికి తెలుగు బుల్లితెరపై ఇంతవరకు ఇలాంటి పాత్రను ఎవరూ పోషించలేదు. ఎప్పటిలానే తెలుగు ప్రేక్షకులు ఈ సీరియల్కి కూడా తమ ప్రేమ, మద్దతు అందిస్తారని ఆశిస్తున్నాను" అని అన్నారు. ఆగస్టు 14న నిండు నూరేళ్ల సావాసం ప్రారంభంతో రాధమ్మ కూతురు కొత్త ప్రసార సమయం సోమా- శని సా 6:00 గం మరియు చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి ప్రసారం 6:30 ని సోమా శని ఆకట్టుకునే కథతో రానున్న సరికొత్త సీరియల్ నిండు నూరేళ్ల సావాసం, ఆగస్ట్ 14 నుంచి ప్రారంభం, సోమవారం-శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు, మీ అభిమాన ఛానల్ జీ తెలుగులో!